సంపుటి : 18
సంచిక : 109
Vol : 18
Issue : 109

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 23 జూన్ 2026
Warangal, Tuesday 23 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

## ప్రతిష్టాత్మకంగా విద్యారంగం



### వందల కోట్ల వ్యయానికి సై

**శరవేగంగా ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణ పనులు**

**పేదలకు కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన చదువు**

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ ను బలోపేతం చేస్తుంది. మరింత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ లోని నోయిడా తరహాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన "తెలంగాణ ఎడ్యుకేషన్ హబ్" నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, పశువైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయి.దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో సుమారు 248 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో రూ. 600 కోట్ల వ్యయంతో ఈ మెగా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

ఈ విద్యా సముదాయంలో పేద, గ్రామీణ విద్యార్థుల కోసం కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన (మిగతా 2లో...)

## ఆ ప్రాజెక్టుకు సహకరిస్తాం



రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి హామీ

రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రెడ్డి కీలక భేటీ!

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం రక్షణ శాఖకు చెందిన భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా (మిగతా 7లో...)

అర్హుల కన్నా పరిచయస్తులకే ప్రాధాన్యత?

అక్రెడిటేషన్ కార్డు కోసం 'పూజారుల' అనుగ్రహమే మార్గమా?

ముఖం తెలిసిన వారికే ప్రసాదం.. మిగతావారికి నిరాశ!

'గుడికి వెళ్లని' జర్నలిస్టులకు ప్రసాదం దక్కదా?

కమిటీ ఓకే అంటేనే జర్నలిస్టా? లేదంటే ఔటా?

కమిటీ కటాక్షమే కీలకం.. జర్నలిస్టుల ఆవేదన

ఇది జర్నలిస్టుల హక్కా..? కమిటీల దయాదాక్షిణ్యమా..?

పరిచయాల రాజకీయాల్లో చిక్కుకున్న మీడియా అక్రెడిటేషన్లు

కమిటీకి పరిచయం లేనివారే బలిపశువులు!

జర్నలిస్టు గుర్తింపు కార్డుల జారీలో ఆశ్చర్యకర వాస్తవాలు...

అక్రెడిటేషన్లపై జర్నలిస్టుల్లో గందరగోళం...

జీవో ఉంది.. అర్హత ఉంది.. కానీ కార్డు లేదు!

## దేవుడి వరాలకు.. పూజారుల బ్రేక్!




2లో

కార్డులపై కమిటీల కత్తి

## గైడ్‌లైన్స్ దండగేనా..

2వ పేజీలో..

- ఐ అండ్ పీఆర్ అనుమతులున్నా 'ఆంక్షలు'
- అర్హతలున్నా అక్రెడిటేషన్లు ఇవ్వరా..?
- జర్నలిస్టుల్లో పెరుగుతున్న ఆగ్రహం
- ఎంపానల్‌మెంట్ ఓకే.. అక్రెడిటేషన్ నో?
- ఆయా యాజమాన్యాలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా.. అక్రెడిటేషన్‌కు రెడ్‌సిగ్నల్ ఎందుకు?
- నిబంధనలు ఒకటే.. అమలు మాత్రం రెండురకాలా?
- కమిటీల తీరుపై ప్రశ్నల వర్షం
- మొదటి విడత.. రెండో విడత సాకులు..
- అక్రెడిటేషన్లపై అసలు మతలబేంటి?

## కాటేసిన విధి!



- డ్యూటీలో ఉన్న డీటీఓను బలిగొన్న టిప్పర్...
- భూపాలపల్లి శివారులో ఘోర ప్రమాదం..
- అక్కడికక్కడే మృతి చెందిన జిల్లా రవాణా శాఖ అధికారి..
- వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో దూసుకొచ్చిన లారీ
- విధుల్లో చేరిన 17 రోజులకే ఘటన..
- ప్రమాదవశాత్తా...? కావాలనే ఢీ కొట్టాడా?

2వ పేజీలో..

- భూపాలపల్లి జిల్లాలో తీవ్ర విషాదం..
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం దిగ్భ్రాంతి...

## టీజీలో మాయం... ఏపీలో ప్రత్యక్షం

**ఇంటి నుంచి పారిపోయిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు..**

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలు కూడా పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏదైనా విషయంలో తల్లిదండ్రులు మందలిస్తే చాలు.. వారు కఠిన చర్యలకు పాల్పడుతున్నారు. వారికి వారే ఆత్మహత్యలు చేసుకోవడం.. లేదంటే తల్లిదండ్రులను చంపేందుకు కూడా వెనుకాడటం లేదు. ఇక మరీ ముఖ్యంగా ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల ప్రపంచం కావడంతో.. పిల్లలను ఫోన్లకు అతుక్కుపోతున్నారు. అరచేతిలో ఫోన్ లేకపోతే పిచ్చోళ్ల లాగా మారిపోతున్నారు. ఫోన్ ఎక్కువగా చూస్తున్నారని



ముగ్గురు బిడ్డలను వారి తల్లి తిట్టింది. దీంతో తమ తల్లి పోరు భరించలేక ఆ ముగ్గురు మైనర్ బాలికలు.. ఇంట్లో నుంచి పారిపోయారు. హైదరాబాద్ పాతబస్తీలోని ఫలక్‌నుమాకు చెందిన ముగ్గురు మైనర్ అక్కాచెల్లెళు .. తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్లిపోవడంతో వారు తీవ్ర భయాందో ళనలకు గురయ్యారు. చెప్పా పెట్టకుండా ముగ్గురు కుమార్తెలు కనిపించక (మిగతా 2లో...)

## చరిత్రకు ఆధునిక హంగులు

- **భువనగిరి ఖిల్లాపై రోప్‌వే నిర్మాణానికి అడుగులు**
- **పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే యోచన**

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : రాష్ట్రాన్ని దేశ, విదేశీ పర్యాటకుల డెస్టినేషన్ సెంటర్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రేవంత్ సర్కార్ ప్రణాళికలను రూపొందిస్తోంది. ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు కొత్త ఆకర్షణలను అందుబాటులోకి తీసుకురావడంపై ఫోకస్ పెట్టింది. దాదాపు వెయ్యేళ్ల చరిత్ర కలిగిన భువనగిరి కోట తెలంగాణ వారసత్వ సంపదలో ఒకటి. భువనగిరి ఖిల్లా సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో సముద్ర మట్టానికి 610 మీటర్ల (సుమారు 3000 అడుగులం) ఎత్తులో ఉన్న ఏకశిలా పర్వతం. 10 నుంచి 11శతాబ్దంలో పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిర్చుడు ఈ ఖిల్లాపైన దుర్భేధ్యమైన కోట గోడను నిర్మించాలని ప్రసిద్ధి. పై భాగం నుంచి అండాకారంలో కనిపించడం ఖిల్లా ప్రత్యేకత.

కేంద్రం ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రవేశపెట్టిన (మిగతా 7లో..)



# దేవుడి వరాలకు పూజారుల బ్రేక్!

వరంగల్ బ్యూరోచీఫ్ (పీపుల్స్ డైరీ):

జర్నలిస్టుల జీవితాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన, కీలకమైన 'మీడియా అక్రెడిటేషన్ల' ప్రక్రియ ఇప్పుడు ఒక పెద్ద ప్రహసనంగా మారింది. సాధారణంగా పండుగలన్నీ ఏడాదికి ఒకసారి వస్తే.. జర్నలిస్టుల అక్రెడిటేషన్ల పండుగ మాత్రం రెండేళ్లకు ఒకసారి వస్తుంది. అయితే, ఈ పండుగ వేళ అర్హులైన జర్నలిస్టులకు దక్కాల్సిన గుర్తింపు.. కొందరు అధికారుల, కమిటీ సభ్యుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటంపై ఇప్పుడు మీడియా వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. దీనిపై క్షేత్రస్థాయిలో వినిపిస్తున్న కొన్ని నగ్న సత్యాలు.. దేవుడు–పూజారి లీలలను తలపిస్తున్నాయి.

**'దేవుడు వరం ఇచ్చినా.. పూజారి కరుణించని' చందం!**

ఈ అక్రెడిటేషన్ల ప్రక్రియలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. అన్ని అర్హతలూ ఉండి, ప్రభుత్వం (దేవుడు) నుంచి జీవోలు లేదా గైడ్‌లైన్స్ రూపంలో వరం ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిశీలించే 'పూజారుల' (కమిటీ సభ్యులు/అధికారులు) అనుగ్రహం లేకపోతే అక్రెడిటేషన్ దక్కడం గగనమైపోతోంది. ఇక్కడ పూజారుల కటాక్షం ఉంటేనే దేవుని ప్రసాదం లాంటి కార్డు జర్నలిస్టు చేతికి చిక్కుతుంది.

**ముఖ పరిచయాలకే మొగ్గు.. పరమ భక్తుడికైనా తప్పని తిప్పలు!**

ఈ ప్రక్రియలో నిబంధనల కంటే 'ముఖ పరిచయాలకే' ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీకి బాగా తెలిసిన వారికే తొలి ప్రాధాన్యత దక్కుతోంది.

**తెలియని వారికి శఠగోపమే**

క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తూ, కమిటీకి ముఖ పరిచయం లేని జర్నలిస్టులకు శఠగోపం పెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. తరచూ అధికారుల చుట్టూ, లీడర్ల చుట్టూ తిరగని (గుడికి వెళ్లని) నిజాయితీ గల జర్నలిస్టులకు 'ప్రసాదం' (కార్డు) దక్కడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

**కమిటీ పూజారుల 'ఒప్పందం' ఉంటేనే ఓకే..**

ప్రధాన పూజారి (ఉన్నతాధికారి) అనుగ్రహం లభించాలన్నా.. ముందుగా కమిటీలోని 'ఉప పూజారుల' ఒప్పందం, సిఫార్సు తప్పనిసరిగా మారాయి. క్షేత్రస్థాయిలో ఎంతటి పరమ భక్తుడైన (సీనియర్, అనుభవజ్ఞుడైన) జర్నలిస్ట్ అయినా సరే, ఇక్కడి పూజారులను ప్రసన్నం చేసుకోవాల్సిందే. కమిటీ పూజారులు 'సరే' అంటేనే ఆ జర్నలిస్టు అర్హుడు. వారు కాదంటే మాత్రం.. సదరు జర్నలిస్టు పూజకు పనికిరాడని, అసలు ఫీల్డ్‌లోనే లేడంటూ రిజెక్ట్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మొత్తానికి జర్నలిస్టుల హక్కుగా భావించే అక్రెడిటేషన్ల ప్రక్రియ కాస్త.. కమిటీల చుట్టూ తిరిగే ఒక పెద్ద 'గోల'గా మారిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ముఖ పరిచయాలు, సిఫార్సులతో సంబంధం లేకుండా, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చూడాలని మీడియా ప్రతినిధులు కోరుతున్నారు.

- అక్రిడిటేషన్లపై జర్నలిస్టుల్లో గందరగోళం...
- అర్హుల కన్నా పరిచయస్తులకే ప్రాధాన్యత?
- అక్రెడిటేషన్ కార్డు కోసం 'పూజారుల' అనుగ్రహమే మార్గమా?
- ముఖం తెలిసిన వారికే ప్రసాదం.. మిగతావారికి నిరాశ!
- 'గుడికి వెళ్లని' జర్నలిస్టులకు ప్రసాదం దక్కదా?
- కమిటీ ఓకే అంటేనే జర్నలిస్టా? లేదంటే ఔటా?
- కమిటీ కటాక్షమే కీలకం.. జర్నలిస్టుల ఆవేదన
- ఇది జర్నలిస్టుల హక్కా..? కమిటీల దయాదాక్షిణ్యమా..?
- జీవో ఉంది.. అర్హత ఉంది.. కానీ కార్డు లేదు!
- పరిచయాల రాజకీయాల్లో చిక్కుకున్న మీడియా అక్రెడిటేషన్లు
- కమిటీకి పరిచయం లేనివారే బలిపశువులు!
- జర్నలిస్టు గుర్తింపు కార్డుల జారీలో ఆశ్చర్యకర వాస్తవాలు...

## గైడ్‌లైన్స్ దండగేనా?

- ఐ అండ్ పీఆర్ అనుమతులున్నా 'ఆంక్షలు'
- అర్హతలున్నా అక్రెడిటేషన్లు ఇవ్వరా..?
- జర్నలిస్టుల్లో పెరుగుతున్న ఆగ్రహం
- ఎంపానల్‌మెంట్ ఓకే.. అక్రెడిటేషన్ నో?
- కమిటీల తీరుపై ప్రశ్నల వర్షం
- ఆయా యాజమాన్యాలు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా.. అక్రెడిటేషన్‌కు రెడ్‌సిగ్నల్ ఎందుకు?
- నిబంధనలు ఒకటే.. అమలు మాత్రం రెండురకాలా?
- మొదటి విడత.. రెండో విడత సాకులు..
- అక్రెడిటేషన్లపై అసలు మతలబేంటి?

మీడియా అక్రెడిటేషన్ల పంపిణీలో గందరగోళం రోజురోజుకూ ముదురుతోంది. ఒకవైపు సమాచార పౌరసంబంధాల శాఖ (ఐ అండ్ పీఆర్) నిబంధనల ప్రకారం ఎంపానల్‌మెంట్ కలిగి ఉండి, పత్రికా యాజమాన్యాల నుంచి అధికారికంగా అనుమతి పొందిన దరఖాస్తులపై కూడా ఆంక్షల కత్తి ఝుళిపించడంపై జర్నలిస్టు లోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐ అండ్ పీఆర్ స్వయంగా ఇచ్చిన అనుమతులను, గైడ్‌లైన్స్‌ను క్షేత్రస్థాయి కమిటీలు తుంగలో తొక్కుతుండటంతో అసలు ఈ గైడ్‌లైన్స్ ఎందుకు? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

**అంతా సిద్ధంగా ఉన్నా.. దరఖాస్తులకు చురకలెందుకు?**

యాజమాన్యాల లేఖలు, ఐ అండ్ పీఆర్ రికార్డుల ప్రకారం అన్ని అర్హతలూ ఉండి, ఎంపానల్‌మెంట్ జాబితా సిద్ధంగా ఉన్నప్పటికీ.. స్క్రూటినీ పేరుతో దరఖాస్తులను తిరస్కరించడం లేదా హోల్డ్‌లో పెట్టడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. అన్ని నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు సైతం కొర్రీలు పెడుతూ చురకలు అంటించడంపై ఫీల్డ్ జర్నలిస్టులు మండిపడుతున్నారు.

**అలాంటప్పుడు ఐడపిఆర్ గైడ్‌లైన్స్ ఎందుకు?**

**జర్నలిస్టుల నుంచి వ్యక్తమవుతున్న ప్రధాన ప్రశ్నలు ఇవే:**

?ప్రభుత్వ నిబంధనలకే విలువ లేదా?: ఐడపిఆర్ స్వయంగా ఒక గైడ్‌లైన్ రూపకల్పన చేసి, దాని ప్రకారం ఎంపానల్‌మెంట్ పూర్తి చేసిన తర్వాత.. మళ్లీ స్థానిక కమిటీలు కొత్త నిబంధనలు తెరపైకి తేవడం ఎంతవరకు సమంజసం?

?యాజమాన్యం అనుమతించినా ఆంక్షలా?: ఒక జర్నలిస్టు తమ సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడని యాజమాన్యం ధృవీకరిస్తూ అనుమతి పత్రాలు ఇచ్చిన తర్వాత కూడా ఆంక్షలు విధించడానికి ఈ కమిటీలకు ఉన్న హక్కు ఏమిటి?

?నిబంధనల అమలులో ద్వంద్వ వైఖరి: ఒకే జీవో, ఒకే గైడ్‌లైన్స్ ఉన్నప్పుడు కొందరికి ఒకలా, మరికొందరికి మరోలా నిర్ణయాలు తీసుకోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటి?

?జర్నలిస్టుల డిమాండ్: ఐడపిఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం అర్హత సాధించి, యాజమాన్యాల ఆమోదంతో వచ్చిన ప్రతి దరఖాస్తును తక్షణమే ఆమోదించాలి. నిబంధనల పేరుతో అర్హులైన జర్నలిస్టుల హక్కులను కాలరాయవద్దు.

?అన్ని అర్హతలున్న దరఖాస్తులపై కూడా కొర్రీలు పెడుతుంటే, ఇక ఐడపిఆర్ గైడ్‌లైన్స్ కేవలం కాగితాలకే పరిమితమా? అనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. యాజమాన్యం అటు ప్రభుత్వం మంజూరు చేసిన అర్హతలతో వచ్చిన దరఖాస్తులకు మొదటి విడత రెండవ విడత అని సాకులతో అర్హులైన జర్నలిస్ట్ లకు కొరకాసు వాతలు పెట్టడం లో గా అంతర్యం ఏమిటని కొందరు అర్హులైన జర్నలిస్ట్ లు ఆందోళన చెందుతున్నారు. పని చేసే ప్రతి జర్నలిస్ట్ కమిటీకి తెలియాలి అని ఐడపి ఆర్ గైడ్ లెన్స్ లో ఎక్కడ లేదని కొందరు సీనియర్ పాత్రికేయ ఉద్దండులు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఎంపానల్‌మెంట్ ఉండి, యాజమాన్యాల అనుమతి పొందిన దరఖాస్తులన్నింటికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.




# కాటేసిన విధి..

- డ్యూటీలో ఉన్న డీటీఓను బలిగొన్న టిప్పర్...
- భూపాలపల్లి శివారులో ఘోర ప్రమాదం..
- అక్కడికక్కడే మృతి చెందిన జిల్లా రవాణా శాఖ అధికారి..
- వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో దూసుకొచ్చిన లారీ
- విధుల్లో చేరిన 17 రోజులకే ఘటన..
- ప్రమాదవశాత్తా...? కావాలనే ఢీ కొట్టాడా?
- భూపాలపల్లి జిల్లాలో తీవ్ర విషాదం..
- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం దిగ్భ్రాంతి...

పీపుల్స్‌డైరీ–భూపాలపల్లి : వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారిని బొగ్గు టిప్పర్ లారీ ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 17 రోజుల క్రితమే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిన డీటీఓ వెంకన్న.. ఈ ప్రమాదంలో చనిపోవడం తీవ్రంగా కలిచి వేస్తోంది. శరీరంపై నుంచి లారీ దూసుకెళ్లడంతో.. అతడి శరీరం ఛిద్రమైంది. టిప్పర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న రవాణా శాఖ అధికారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఆయన స్పాట్‌లోని ప్రాణాలు విడిచారు. డీటీఓ వెంకన్న .. రోడ్డుపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా.. అటుగా శరవేగంగా దూసుకొచ్చిన లారీ ఒక్కసారిగా ఢీకొట్టి, అతడి పైనుంచి వెళ్లింది. ఈ క్రమంలోనే ఆయనకు తీవ్ర గాయాలు కాగా.. అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ శివారులో ఉన్న ఆర్టీవో కార్యాలయం ఎదుట.. సోమవారం ఉదయం పరకాల – భూపాలపల్లి జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. డీటీఓ వెంకన్న తనిఖీలు చేస్తుండగానే.. లారీ ఢీకొట్టడంతో చనిపోయారు. అయితే గతంలో వేరే దగ్గర పనిచేసిన వెంకన్న.. 17 రోజుల క్రితమే బదిలీ మీద భూపాలపల్లికి వచ్చారు. ఈ క్రమంలోనే ఇలాంటి ఘటన జరగడం తీవ్రంగా కలిచివేస్తోంది. వేగంగా వచ్చిన లారీ అతడిపైకి దూసుకెళ్లడంతో డీటీఓ వెంకన్న మృతదేహం నుజ్జు నుజ్జు అయిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు.. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. డీటీఓ వెంకన్న మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. లారీ డ్రైవర్‌ను అరెస్ట్ చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. ఇక లారీ డ్రైవర్‌ను పోలీసులు విచారణ చేయనున్నారు. ఇది ప్రమాదమేనా లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

మరోవైపు.. ఈ ఘటనపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహణలో డీటీఓ వెంకన్న చనిపోవడం తీవ్ర బాధాకరం అని పేర్కొన్నారు. డీటీఓ వెంకన్న కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

ఇక ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. భూపాలపల్లి డీటీఓ వెంకన్న మృతి పైన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకన్న కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని.. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**ప్రమాదవశాత్తా...? కావాలనే ఢీకొట్టాడా?**

ఇదిలా ఉండగా లారీ డ్రైవర్ కావాలనే పథకం ప్రకారం ఆర్టీవోను ఢీ కొట్టి చంపేశాడా..? లేదా లారీ అదుపుతప్పి ఢీ కొట్టిందా అనేది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన జేటీసీ**

ప్రమాద సమాచారం అందుకున్న రాష్ట్ర జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వెంకన్న మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి కారణమైన లారీని గణపురం పోలీస్ స్టేషన్‌లో పరిశీలించి డ్రైవర్‌ను విచారించారు. ఓ సమర్థుడైన అధికారిని కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.









## ప్రతిష్టాత్మకంగా విద్యారంగం...

(మొదటి పేజీ తరువాయి)

చదువును ఒకే ప్రాంగణంలో ఉచితంగా అందించనున్నారు. ఇందులో రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్" భవనాన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికే పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇక్కడ ఒకేసారి దాదాపు 2 వేల మంది విద్యార్థులు చదువుకోవచ్చు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించే ప్లాన్ దీనితో పాటు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కళాశాలల నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటికి రూ. 19 కోట్లకు పైగా నిధులు కేటాయించగా, 2027 జూన్ నాటికి ఇవి అందుబాటులోకి రానున్నాయి. అలాగే, రూ. 200 కోట్లతో నిర్మిస్తున్న పశువైద్య (వెటర్నరీ) విభాగం భవనాలు 2028 ఆగస్టు నాటికి పూర్తి కానున్నాయి.

**4 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే మెగా విద్యా ప్రాంగణం**

మహిళల ఉన్నత విద్య కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాల (రూ. 6.10 కోట్లు), ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ (రూ. 1.5 కోట్లు) భవనాలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికే పూర్తి కానున్నాయి. కొడంగల్, దుద్యాల, పరిగి వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఈ హబ్ ఎంతగానో దోహదపడనుంది. మొత్తంగా 4 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఈ మెగా విద్యా ప్రాంగణంలో 2027 విద్యాసంవత్సరం నుంచి అధికారికంగా రెగ్యులర్ తరగతులు ప్రారంభం కానున్నాయని అధికారులు వెల్లడించారు.

## టీజీలో మాయం... ఏపీలో ప్రత్యక్షం

(మొదటి పేజీ తరువాయి)

పోవడంతో ఆ తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. ఎంతకూ కనిపించకపోవడంతో పోలీసుల వద్దకు వెళ్లారు.

తమ కుమార్తెలు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తల్లిదండ్రుల ఫిర్యాదు తీసుకున్న ఫలక్‌నుమా పోలీసులు.. ఆ ముగ్గురు బాలికల వివరాలను అన్ని పోలీస్ స్టేషన్లకు పంపించి.. గాలింపు చర్యలు చేపట్టారు. ఇక ఈ కేసును రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్.శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఆ ముగ్గురు బాలికల ఆచూకీ కనిపెట్టేందుకు స్పెషల్ టీమ్స్‌ను రంగంలోకి దించారు. అర్ధరాత్రి వరకు ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్.. బాలికల దర్యాప్తును పరిశీలించారు.

అయితే ఆ ముగ్గురు బాలికలు ఏలూరులో ఉన్నట్లు ఫలక్‌నుమా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ ముగ్గురు బాలికలను సురక్షితంగా ఏలూరు నుంచి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఆ తర్వాత వారిని వారి తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు. ఇక ఆ బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి.. మరోసారి ఇలాంటి తీవ్ర ఘటనలకు పాల్పడకుండా గట్టిగా మందలించారు.

# హసన్‌పర్తి పరిధిలో పోలీసుల విస్తృత తనిఖీలు

- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్




**హసన్‌పర్తి, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. హసన్‌పర్తి పరిధిలోని నేషనల్ హైవే 563, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్ (స్నిఫర్ డాగ్స్) బృందం సంయుక్తంగా తనిఖీలు చేపట్టింది. కిరాణా దుకాణాలు, హోటళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను స్నిఫర్ డాగ్స్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి విక్రయం, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీస్ సిబ్బంది, అధికారులు, డాగ్ స్క్వాడ్ బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారి మృతి దిగ్భ్రాంతి వెక్తం చేసిన ప్రముఖులు



**భూపాలపల్లి జూన్ 22 పీపుల్స్ డైరీ..**సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన బొగ్గు లారీ ఘణపురం మండలం చెల్పూర్ శివారులోని ల్ ఆర్టీఓ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై మంత్రి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఫోన్ చేసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన ఎంతో విషాదకరమని పేర్కొంటూ, మరణించిన అధికారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రహదారి భద్రతపై నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో వెంకన్న చాలా చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటనపై తగిన విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరణించిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న లారీ ప్రమాదంలో మరణించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంతాపం తెలిపారు. సోమవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రవాణాశాఖ కార్యాలయం వద్ద జరిగిన దుర్ఘటనలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకన్న మరణించటం చాలా బాధాకరమని అన్నారు. ప్రధాన ఆసుపత్రిలో ఉంచిన వెంకన్న పార్థివ దేహాన్ని దర్శించిన కలెక్టర్ భావోద్వేగానికి గురయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా జగిత్యాల జిల్లా నుండి ఇటీవల మన జిల్లాకు బదిలీపై వచ్చిన వెంకన్న విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారని తెలిపారు. అలాంటి నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వెంకన్న.మహబూబాబాద్ జిల్లా మరిపెడా బంగ్లాకు చెందిన వ్యక్తి అని, 2012లో రవాణా శాఖలో ఏఎంవిఐగా ఉద్యోగం సాధించారని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వెంకన్నకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం తరపున కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో వెంకన్న సంతాప సభ నిర్వహించి వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు న్యాయం చేయాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్

## ఎమ్మార్వో కు వినతి పత్రం అంద చేత




**ఎల్కతుర్తి జూన్ 22 (పీపుల్స్ డైరీ) :**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఎల్కతుర్తి తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన సిపిఐ నాయకులు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్ సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ మాట్లాడుతూ హనుమకొండ మండలం గుండ్ల సింగారం లో పేదలు వేసుకున్నటువంటి గుడిసెలను ఎలాంటి సమాచారం లేకుండా అర్ధరాత్రి పిల్లలు మహిళలు అని చూడకుండా రెవెన్యూ పోలీస్ యంత్రాంగం జెసిబి లతో ఇండ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అని దీన్ని మేము ఖండిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పేదవాడికి కూడు గుడ్డ నీడ కల్పిస్తామని చెప్పి అలాంటి హామీలను తుంగలో తొక్కుతున్నారని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా నిర్ణయాలు తీసుకుంటే రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పునరాలోచించి పేదల గుడిసెలను యధావిధిగా నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో మరింత తీవ్రంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నిర్మల మనోహర్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, మంతుర్తి మల్లయ్య, మోహన్ రెడ్డి, వేముల కుమార్ స్వామి, వేముల కృష్ణకర్, ఎర్ర ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి ప్రీస్కూల్ పిల్లలను బలవంతంగా తీసుకెళ్లకూడదు

- ఏటూర్ నాగారం ఎం ఈ ఓ కు వినతిపత్రం అందజేత.




**ఏటూరు నాగారం జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లలను బలవంతంగా ప్రభుత్వ ప్రీ ప్రైమరీ లోకి తీసుకెళ్లకూడదు అని ఏటూరు నాగారం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఎంఈఓ కొయ్యడ మల్లయ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఇప్పటికే అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్య అందిస్తుండగా అదనంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీస్కూల్ పెట్టడంలో ప్రభుత్వ ఆంతర్యం ఏముందని ప్రశ్నించారు. ఒకే ఊర్లో రెండు ప్రీ స్కూల్స్ ఉండడం వలన టీచర్స్ మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు. అవసరమైతే ప్రీ ప్రైమరీ , పి ఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలి కానీ ఈ విధంగా పరోక్షంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రవేటీకరించే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఐ సి డి ఎస్ కు తీవ్ర నష్టం కలిగించే విధంగా ప్రీ ప్రైమరీ విద్యను పాఠశాల విద్యలో కలపటం చాలా అన్యాయమని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలహీనం చేసేందుకే ఇటువంటి నిర్ణయం చేసిందని విమర్శించారు. జిల్లాలో 36 ప్రీ స్కూల్ లు ప్రారంభించడానికి టీచర్లు అడ్డగోలుగా అంగన్వాడి పిల్లలనే ప్రీస్కూల్ పేరుతో తీసుకెళ్తున్నారని ఇతర ప్రైవేటుకు వెళ్లేటువంటి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు మాత్రం తీసుకురావడం లేదని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను తీసుకెళ్తూ అంగన్వాడి టీచర్ మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా టీచర్లు అంగన్వాడి స్కూల్ పిల్లలను బలవంతంగా తీసుకెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.లక్ష్మి నర్సమ్మ, జ్యోతి , లక్ష్మి, పుష్ప, పార్వతి, ఇందిర , రమ, కుసుమ, రత్నమాల , అరుణ, ఊర్మిళ, శారద జయలక్ష్మ, భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ మృతి పట్ల దిగ్భ్రాంతివెక్తం చేసిన ఎమ్మెల్యే గండ్ర

- వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. ఎమ్మెల్యే గండ్ర..



**భూపాలపల్లి జూన్ 22 పీపుల్స్ డైరీ :**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (ఇూ) బి. వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.ప్రమాదం ఎలా జరిగింది: భూపాలపల్లి-ఘనపూర్ హైవేపై చేపట్టిన వాహనాల తనిఖీల సమయంలో బొగ్గు లోడుతో వస్తున్న లారీ (టిప్పర్) డిటిఓను వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.. విధి నిర్వహణలో ఉన్న అధికారి అకాల మరణం చెందడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రభుత్వ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అధికారి మరణానికి కారణమైన వారు ఎంతటి వారైనా వదిలేదన్నారు.డి టి ఓ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు సంతాపం తెలిపారన్నారు..డి టి ఓ మృతి చెందడన్ని కూడా రాజకీయ కోణంలో చూడవద్దన్నారు. దోషులు ఎంతటి వారైనా వదిలేదు. బి ఆర్ ఎస్ నాయకులకు ప్రతి విషయం రాజకీయం చేయడం అలవాటుగ మారిం దాన్నారు. బొగ్గు కాంట్రాక్ట్, ఇసుక కాంట్రాక్ట్, రోడ్డు కాంట్రాక్ట్ లు చేసేది బి ఆర్ ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించ్చారు.ప్రమాదానికి గల కారణాలు క్షుణ్ణంగా పరిశీంచి లారీ ఓనర్, డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు..ట్రాన్స్ పోర్ట్ అధికారి మృతి నీ రాజకీయం చేయడం సరికాదన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**రేగొండ జూన్ 22 పీపుల్స్ డైరీ :** గోరికొత్త మండలం పరిధిలోని జగ్గయ్యపేట శివారులో ఈరోజు తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై రేగొండ వైపు వెళ్తుండగా జగ్గయ్యపేట శివారులోని ఒక మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కుమార్, వయస్సు 21 సంవత్సరాలు అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతుడు మరియు గాయపడిన వ్యక్తి బీహార్ రాష్ట్రానికి చెందిన వారిగా ప్రాథమిక విచారణలో తేలింది. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లారీ డ్రైవర్ పై విచారణ వేగవంతం

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.



**భూపాలపల్లి జూన్ 22 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా చెల్పూర్ ఆర్టీఓ కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం సుమారు 09:30 గంటల సమయంలో భూపాలపల్లి జిల్లా చెల్పూర్‌లోని ఆర్టీఓ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మార్ల ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ (TS22T2687)ను మహ్మద్ తస్లీమ్ నడుపుతూ జెన్‌కో వైపు వెళ్తుండగా, జిల్లా రవాణా అధికారి వెంకన్న, తమ వాహనం (TS03FG3339) నుండి దిగి, ఆర్టీఓ కార్యాలయ ప్రాంగణంలోకి సీజ్ చేసిన హార్వెస్టర్ వాహనాన్ని ప్రవేశపెట్టేందుకు రోడ్డుపై వాహనాల రాకపోకలను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా,అతివేగంగా వాహనాన్ని నడుపుతూ డీటీఓని ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించబడింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది . ప్రమాదానికి కారణమైన లారీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నాము. లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడా లేదా అనే అంశంతో పాటు ప్రమాదానికి దారితీసిన ఇతర కారణాలపై కూడా అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందన్నారు.జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్, సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇసుక క్వారీ ప్రారంభించిన ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ) :** చల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీని స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, సాంప్రదాయబద్ధంగా రిబ్బన్ కత్తిరించి క్వారీ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సర్పంచ్ రామిరెడ్డి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఏం డి సాహెబ్ హుస్సేన్, రాకేష్ రెడ్డి ఎల్లారెడ్డి, కొండారెడ్డి శ్రీపతి రెడ్డి లక్ష్మణ్ సోహెల్ చల్లూరు ట్రాక్టర్ యూనియన్, శివరాత్రి తిరుపతి అధ్యక్షులు మొగిలిపాక సతీష్ ఉపాధ్యక్షులు శివరాత్రి ఆంజనేయులు కార్యదర్శి శివరాత్రి తిరుపతి, కిరణ్ రాజయ్య సమ్మయ్య షాబుద్దీన్ కార్తీక్ ఆంజనేయులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఆవుల తిరుపతి



**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ) :** మండలంలోని చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో,ఘన్ముక్ల టీజీ మోడల్ స్కూల్ లలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్-26) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరించారు.అలాగే, మాదక ద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం సమాజం పై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వారు తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్య, క్రీడలు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం విక్రయాల పై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారు కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొని మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
మంగళవారం, 23 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 109


## ఫుడ్ సేఫ్టీ పేరుతో ఫోన్ కాల్స్ నమ్మవద్దు

**ఆహార తనిఖీ అధికారి వరుణ్..**



**భూపాలపల్లి పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి. ఇటీవల కొంతమంది మోసగాళ్లు తమను తాము ఫుడ్ సేఫ్టీ అధికారులుగా పరిచయం చేసుకొని దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ల యజమానులకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని అలాంటి మోసపూరిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారి కానీ, వారి సిబ్బంది కానీ ఎవరికి ఫోన్ కాల్స్ చేయరని, కాబట్టి ఇలాంటి కాల్స్ వస్తే వాటిని నమ్మవద్దని సూచించారు. ఎవరైనా తమను ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులమని చెప్పి ఫోన్ ద్వారా సంప్రదిస్తే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపూరిత చర్యలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## గాలి వాన భీభత్సం

**ఇకో పార్కులో నేల కూలిన చెట్లు**



**భూపాలపల్లి జూన్ 22 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం గాలివాన భీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చెట్లు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి లో గాలి వాన బిభత్సం.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇకో పార్కులో నేల రాలిన వందలాది చెట్లు జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం గాలి వాన బీభత్సం సృష్టించింది ఒకసారిగా వాతావరణం లో మార్పులు సంభవించి వర్షంతో పాటు గాలి వాన బీభత్సం సృష్టించడంతో జిల్లా కేంద్రంలోని ఇకో పార్కులో ఉన్న వందలాది చెట్లు నీలమట్టమయ్యాయి. సోమవారం కావడంతో గాలివాన బీభత్సానికి ఇకోపర్కు లోకి ప్రజలు రాకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని అనుకోవచ్చు..

## ఐటీడీఏ పిఓకు వినతి పత్రాలు అందజేస్తున్న గిరిజనలు

**గిరిజన దర్బారులో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి**



**ఏటూరు నాగారం జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ని సోమవారం నీర్వహించిన గిరిజన దర్బార్లో గిరిజనుల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్లో వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు దరఖాస్తులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో జి.ప్రతాప్ ఎస్ డి సి – వెల్ఫేర్, ఫిరంగి డిప్యూటి డైరెక్టర్, వీరబద్రం ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్, ఏ.అనిల్ కుమార్ డిప్యూటి తహసిల్దార్ (ఎస్.డి.సి), కే.క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం.హెచ్.వో., కే.వాని డి.ఏమ్ జి.సి.సి, ఏమ్.కొండల రావు జె.డి.ఎమ్, ఏ.కిషోర్ జియాలజిస్ట్, కే.ప్రభాకర్ పేసా -- కో ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ,. ఎస్.జెగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టిఏటూరునాగారం గారు. ఎల్.శంకర్ టి.ఎస్.ఆర్.టి.సి. మేనేజర్,. మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## విద్యార్థులు 'యాంటీ డ్రగ్ సోల్జర్స్'గా మారాలి-వంగర ఎస్సై దివ్య



**భీమదేవరపల్లి జూన్ 22 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలం వంగరలోని పి.వి.రంగారావు బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'డ్రగ్ ఫ్రీ తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా వంగర ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. మాదక ద్రవ్యాలను నివారించడంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ లి'యాంటీ డ్రగ్ సోల్జర్స్'లిగా వ్యవహరించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో తెలంగాణ పోలీస్, ఈగల్ ఫోర్స్ పోషిస్తున్న పాత్రను ఆమె విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులందరితో కలిసి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, సమాజాన్ని చైతన్యపరుస్తామని పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ సరఫరా, వాడకానికి సంబంధించిన ఎలాంటి సమాచారమైనా పోలీసులకు తెలియజేయడానికి టోల్ ఫ్రీ నంబర్: 1908వాట్సాప్ నంబర్: 8712671111లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు

**స్తూపాన్ని అవిష్కరిస్తున్న సీఐటీయునేత ముదాం శ్రీను**

- **సీఐటీయు తోనే కార్మికుల సంక్షేమ బోర్డు**
- **కార్మికుల సంక్షేమానికి తపించిన మేస్త్రీ వీరయ్య**



**సింగరేణి(కారేపల్లి) జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర,రాష్ట్ర పాలకులు కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం కారేపల్లి మండల విశ్వనాధపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) సింగరేణి మండల గౌరవ అధ్యక్షులు చిత్తులూరి వీరయ్య సంస్మరణ సభ శనగ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సరళీకృతం పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానం 4 లేబర్ కోడ్లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక చట్టాల రద్దుతో యాజమాన్యల దయా దక్షణ్యాలపై కార్మికుల భవిష్యత్తు ఆధారపడిందన్నారు. 8 గంటల పని నుండి 12 గంటల పని అమలు కానుందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సీఐటీయు పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా సాధించుకున్న సంక్షేమ బోర్డు పరిధి కుషించే పన్నాగం నడుస్తుందన్నారు. దానిలో భాగంగానే కార్మికుల సంక్షేమానికి వినియోగించాల్సిన వెల్ఫేర్ బోర్డు నిధులను ఇతర రంగాలను తరలిస్తున్నారని తెలిపారు. కార్మికులను అన్యాయం చేసే 4 లేబర్ కోడ్ లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని చెప్పిన కాంగ్రెస్ నేడు లేబర్ కోడ్ ల అమలుకు సన్నహాలు చేస్తుందని విమర్శించారు. తన వద్ద పని చేసే కార్మికుల సంక్షేమానికి పరితపించే వ్యక్తి వీరయ్య మేస్త్రీ అని కొనియాడారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీను, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నిత్యం 100 మందికి పని కల్పించటమే కాకుండా వారి సంక్షేమం చూచే వ్యక్తి కాబట్టే వీరయ్య మేస్త్రీ అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వివాద రహితుడైన మేస్త్రీ వీరయ్య ను రక్షించుకోవటానికి కుటుంబ సభ్యులే కాకుండా సీఐటీయు, సీపీఐ(ఎం) తరుపున ఎంతో పరితపించారని అయినా వీరయ్యను రక్షించలేకపోయామన్నారు. నిర్మాణ రంగంలో తన నైపుణ్యం, రాజీలేనితనంతో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్మికుల వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు జరిగిన పోరాటాలలో వీరయ్య పాత్ర శ్లాఘనీయ మన్నారు. వేల్ఫేర్ బోర్డు నుండి నిర్మాణ కార్మికులకు లబ్ధి చేకూరటానికి తపించే వారన్నారు. సభకు ముందు కారేపల్లి క్రాస్ రోడ్ లో నిర్మించిన వీరయ్య మేస్త్రీ స్తూపాన్ని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీను అవిష్కరిం చగా, సీఐటీయు జెండాను మండల అధ్యక్షులు కేలోత్ రవి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, గ్రామపంచాయతీ వం-ర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె హుస్సెన్, ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, ఎస్ఎస్ఎస్ బ్రిక్స్ అధినేత వీరెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెసు నాయకులు తోటకూరి రాంబాబు, అడ్డగోడ ఐలయ్య, తిరుమలరావు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, బీజేపీ నాయకులు తురక నారాయణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, వడ్డె అజయ్ బాబు, తలారి దేవప్రకాష్, కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, భాగం వెంకటప్పారావు, సీఐటీయు నాయకులు ఎస్.కే.సైదులు, అబ్దుల్ వాహేద్, మున్నా, కిరణ్. ఆదెర్ల వినయ్ కుమార్, ఆరెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇక వ్యవసాయం ముందుకు సాగేదెలా?

**రైతులకు ధాన్యం డబ్బులు, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది-చెల్పూరి రాము, సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి**



**ఇల్లంతకుంట, జూన్ 22:పీపుల్స్ డైరీ :** రైతులకు ధాన్యం విక్రయించిన బకాయిలు, రైతు భరోసా నిధులను సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమైన ఆర్థిక సహాయం అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులు చెల్లింపుల కోసం ఎదురుచూస్తుండగా, రైతు భరోసా నిధులు కూడా ఖాతాల్లో జమ కాకపోవడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్నారని, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగేదెలా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధాన్యం బకాయిలు, రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రూరల్ సీఐ పులి వెంకట్‌కు ఘన సన్మానం

**టిఆర్పి జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్.**



**జమ్మికుంట, జూన్ 22:పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐ పులి వెంకట్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట. ఇల్లంతకుంట. వీణవంక. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందని, కొత్త బాధ్యతల్లో సీఐ పులి వెంకట్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. అనంతరం సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మానవవాద దినోత్సవం నిర్వహణ



**బాటసింగారం, జూన్ 22, (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ మానవవాద దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో బాటసింగారంలోని హ్యూమనిస్ట్ సెంటర్‌లో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, మానవవాదులు, రచయితలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత తుమ్మా భాస్కర్ మాట్లాడుతూ, మానవవాదం అనేది ఒక ఆలోచనా విధానమని, మనిషిని మనిషిగా చూడడం, మానవులందరినీ సమానంగా భావించడం దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మనిషి సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని ఆలోచించేదే మానవవాదమని వివరించారు. స్వేచ్ఛాలోచన అసోసియేట్ ఎడిటర్, మానవ వికాస వేదిక కేంద్ర సంయుక్త కార్యదర్శి డి. హనుమంతరావు మాట్లాడుతూ మానవవాద దినోత్సవం ఆవిర్భావం, దాని లక్ష్యాలు, మానవ వికాస వేదికతో ఉన్న సంబంధాన్ని వివరించారు. నాస్తిక, హేతువాద సంస్థలలో మానవవాద భావజాలాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్న సంస్థగా మానవ వికాస వేదిక నిలిచిందన్నారు. విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టీ. రమేష్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెరిగిన ఆధునిక కాలంలో కూడా మూఢనమ్మకాలు కొనసాగుతున్నాయని, ప్రశ్నించే వారిపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మానవవాదులు భయపడకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కుల నిర్మూలన సంఘం నాయకుడు వహీద్ మాట్లాడుతూ మానవవాదం వల్లనే సమాజం ప్రగతి సాధించిందని, కుల, మత వివక్షలకు వ్యతిరేకంగా భావసారూప్యత కలిగిన సంస్థలు కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ వంశీధర్ మాట్లాడుతూ దైవ భావన ఆవిర్భావం, దాని పరిణామం గురించి వివరించారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో మానవవాద దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్నం అనంతరం హ్యూమనిస్ట్ సెంటర్‌లో నిర్మించిన మూడు నూతన గదులను డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, డా. జస్టిస్ రాధారాణి, సినీ నటుడు త్రిపురనేని సాయిచంద్ ప్రారంభించారు. రీడింగ్ రూమ్, మహిళా విశ్రాంతి గది, కంప్యూటర్ మరియు మీడియా గదుల నిర్మాణానికి పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం భావవిప్లవకారుల చిత్రపటాలను ఆవిష్కరించి వారికి నివాళులర్పించారు. మానవ వికాస వేదిక కళామండలి సభ్యులు, గాయకులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకోగా, పలువురు కవులు కవితలు చదివారు. సభలకు ఎం.ఎస్.ఎన్. మూర్తి, బి. సాంబశి వరావు అధ్యక్షత వహించగా, కే. ప్రశాంత్, కావలి భీమయ్య స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాల్గొన్న దాతలు, అతిథులను బుద్ధుడి విగ్రహాల తో సన్మానించారు. చివరగా వ రప్రసాద్ వందన సమర్పణ చేయగా, ఈ కార్యక్రమానికి దాదాపు 70 మంది హాజరయ్యారు.

# భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోచంపల్లి రాజిరెడ్డి నియామకం

- **టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..**



**భీమదేవరపల్లి జూన్ 22 ( పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మల్లారం గ్రామానికి చెందిన పోచంపల్లి రాజిరెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండలోని డీసీసీ భవన్‌లో నిర్వహించిన "కార్యవర్గ ప్రమాణ స్వీకార సమావేశం"లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కూడా చైర్మన్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాణిక్యపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**భీమదేవరపల్లి జూన్ 22: (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జాస్మిన్ సుజి జన్మదినాన్ని పురస్కరించుకొని, గల్ఫ్ మహిళా సేవా సంఘం అధ్యక్షురాలు మన్నం సుజాత – బుజ్జి గౌడ్ ఈ దుస్తులను విద్యార్థులకు స్వచ్ఛందంగా పంపిణీ చేశారు. గల్ఫ్‌లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్న వీరు, రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు,పాఠశాల విద్యార్థు లకు అవసరమైన అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ ఉదారతను చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు రాలు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శ్రీమతి వెనిశెట్టి రవికుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దసాని మమత గౌడ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కమిటీ సభ్యులు దాత మన్నం సుజాత – బుజ్జి గౌడ్ సేవా నిరతిని అభినందిస్తూ, విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి-ఏసీపీ వాసంసెట్టి మాధవి

**హుజురాబాద్, జూన్ 22 (పీపుల్స్ డైలీ):** విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే జీవితమే నాశనమవుతుందని హుజురాబాద్ ఏసీపీ వాసంసెట్టి మాధవి సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు సోమవారం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మత్తుపదార్థాల అవగాహన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసీపీ వాసంసెట్టి మాధవి మాట్లాడుతూ, ప్రస్తుతం కొంతమంది యువత మత్తుపదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుని చదివిస్తారని, వారి ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.మత్తుపదార్థాల వాడకం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా



ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానికి అనుగుణంగా చదువుపై ఏకాగ్రతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో మత్తుపదార్థాల విక్రయాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచిం చారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, విద్యకు దగ్గరగా ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. పట్టణ సీఐ కరణాకర్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలు వ్యక్తి, కుటుంబం, సమాజానికి హానికరమని తెలిపారు. ఒత్తిళ్లకు లోనుకా కుండా మంచి అలవాట్లు అలవరు చుకోవాలని సూచిం చారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తులసీదాస్ మాట్లా డుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చదువుపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ సందర్భంగా గత మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయేంద్ర రెడ్డి, మురళీ మోహన్, వాసుదేవరావు, రాజేశ్వరరావు రాజశేఖర్, మల్లారెడ్డి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ కల్పించాలి

- **టియూడబ్ల్యూజే ఐజే యు అధ్యక్ష కార్యదర్శులు డా: బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్-ప్రజావాణి కార్యక్రమంలో వినతి**

**మెట్ పల్లి జూన్ 22: (పీపుల్స్ డైరీ) :** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50శాతం రాయితీ కల్పిం చాలని కోరుతూ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) ప క్షాన సోమవారం ప్రజావాణి లో రెవెన్యూ డివిజన్ అధి కారి కి వినతి పత్రం అందజే శారు. సానుకూలంగా స్పం దించిన రెవెన్యూ డివిజన్ అధికారి జర్నలిస్టుల పిల్లల కు 50 శాతం రాయితీ ఇ వ్వాలని పట్టణం లోని ప్రై వేటు విద్యాసంస్థలను ఆదే శించాలనీ డిఈవో రాము వి నతి పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు డా : బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్ర జా సమస్యల పరిష్కారం కో సం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో కి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తు న్న జర్నలిస్టులు చాలీచాల ని వేతనాలతో కాలం గడు పుతున్నారన్నారు. జర్నలి స్టు వృత్తినే సామాజిక సేవ గా భావిస్తూ పనిచేస్తున్న చా లామంది జర్నలిస్టుల పిల్ల లకు ప్రైవేటు విద్యాసంస్థ ల్లో నాణ్యమైన విద్యను అం దించే స్థోమత లేక ఇబ్బం దులు పడుతున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. జర్నలి స్టుల పిల్లలకు ఫీజులో రా యితీ కల్పించడానికి ప్రైవే ట్ విద్యా సంస్థలు కూడా స హకరించాలని ఈ సందర్భం గా విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు జం గం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌర వ సలహాదారులు దాసం కి షన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంధ్ర శ శికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ స భ్యులు పొనగాని మహేంద ర్, కుర్రరాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రా జు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పా షా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశికు మా రు,అమ్ముల ప్రవీణ్ , తదిత రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రికాస్ట్ ప్రహరీ గోడ నిర్మాణానికి సర్వే



**మెట్ పల్లి జూన్ 22: (పీపుల్స్ డైరీ) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రికాస్ట్ ద్వారా ప్రహరీ గోడ నిర్మాణానికి స ర్వే చేసి నివేదికను సమర్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఇటీ వల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు మౌ ఖిక సూచనలు ఇచ్చిన నేప థ్యంలో మెట్ పల్లి మున్సి పల్ కమీషనర్ శ్రీనివాస్ గౌ డ్ సహకారంతో కళాశాలలో మున్సిపల్ ఇంజనీరింగ్ సి బ్బంది సర్వే నిర్వహించా రు.ఈ సర్వేలో మెట్ పల్లి ప్ర భుత్వ డిగ్రీ కళాశాల కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంక య్య,కళాశాల వైస్ ప్రిన్సి పాల్ తొంటి దేవన్నలతో పా టు స్థానిక మున్సిపల్ ఇం జనీరింగ్ సిబ్బంది సృజన్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు. కళాశాలలో ఒక్కొ క్క అడుగునకు 60 రూపా యల అంచనా వ్యయంతో మొత్తం 3488 అడుగుల పొడవుతో,6 అడుగుల ఎ త్తుతో "ప్రికాస్ట్" ద్వారా ప్ర హరీ గోడను నిర్మించటానికి దాదాపు 2 లక్షల 9 వేల 2 80 రూపాయల ఖర్చు అవు తుందని,దానికి సీనరేజ్ ఛా ర్జీలు, డీ ఎం ఎఫ్ టీ, ఎస్ ఎం ఈ టీ, పర్మిట్ ఫీజు వం టి అన్ని రకాల పన్నులు క లిపి మొత్తం 2 లక్షల 60 వే ల రూపాయలు ఖర్చు అవు తుందని మున్సిపల్ డి ప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర్ రావు సమక్షంలో ఇంజనీరిం గ్ సిబ్బంది అంచనా వేశా రు. ఈ అంచనా వ్యయం కాపీని జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సమర్పించామని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ క ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. స ర్వేకు సహకరించిన మున్సి పల్ కమీషనర్ శ్రీనివాస్ గౌ డ్ కు కృతజ్ఞతలు తెలిపా రు. ప్రీకాస్ట్ తో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి ని ధులు మంజూరు చేసి,వి ద్యార్థుల కష్టాలను తొలగిం చాలని కళాశాల ప్రిన్సిపాల్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 22 :** హుస్నాబాద్ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అడ్మిషన్ల పేరుతో, టీసీల పేరుతో, పుస్తకాలు, యూనిఫాంల కొనుగోళ్ల పేరుతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు. పాఠశాలల్లో సరైన ఆటస్థలాలు, పార్కింగ్ సదుపాయాలు కూడా లేకపోయినా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హుస్నాబాద్‌లోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పాఠశాల యాజమాన్యాలు మరింతగా రెచ్చిపోతున్నాయని, ప్రభుత్వం మాటలకే పరిమితమైందని విమర్శించారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్, కొమ్మెర నర్సింహారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# మా ఊరి ఇసుక క్వారీ మాకే కావాలి

## ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు



**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన ఇసుక క్వారీ ని పోతిరెడ్డిపల్లి పేరు మీద ఉన్న ఇసుక క్వారీ రిచ్ ను కొండపాక గ్రామ శివారు లో ఇసుక తీయడం జరుగుతుంది. కావున మా గ్రామ రైతుల భూములు తీసుకొని మాకు ఉపాధి లేకుండా చేసిన క్వారీ మాకే కావాలి అని కొండపాక గ్రామ ఉపసర్పంచ్ పూరెల్ల కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పిర్యాదు చేశారు. పోతిరెడ్డిపల్లి పేరు ఉన్నందుకు పోతిరెడ్డిపల్లి గ్రామ రైతులు మాకు పట్టా కట్టనివ్వడం లేదు మాకు ఉపాధి లేకుండా చేసిన ఇసుక క్వారీ (రిచ్ )పేరు కొండపాక ఇసుక క్వారీ అని పేరు మార్చి మాకు ఉపాధి కల్పించాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పూరెల్ల కుమార్ వార్డు సభ్యులు దాట్ల శ్రీనివాస్ కత్తి సురేష్ కొలుగూరి రాజేష్ ,కోడిపల్లి తిరుపతి నల్లగాష కుమార స్వామి కాసార్ల అనిల్ తదితరులు పాలుగోన్నారు

# గ్రామపంచాయతీ రికార్డుల నిర్లక్ష్యంపై కలెక్టర్ కు పిర్యాదు



**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ) :** పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 2022–23 మరియు 2023–24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన క్యాష్‌బుక్, లెక్కల పుస్తకాల ఆదాయ–వ్యయ వివరాలపై ఇతర ముఖ్యమైన రికార్డులను సక్రమంగా నిర్వహించకుండా రెండు సంవత్సరాల పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై, అలాగే అప్పటి పాలకవర్గంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త హరీష్ వర్మ అప్పని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)కు సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారిచేసారని.ఈ సందర్భంగా హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రజాధనానికి సంబంధించిన ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# పునః ప్రారంభమైన లక్ష్మక్క పల్లి పాఠశాల



**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ) :** మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామం లో గతంలో విద్యార్థులు లేక మూతబడిన ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ మండల విద్యాధికారి ఎస్. శోభారాణి గ్రామస్తుల సహకారంతో ప్రైవేటు పాఠశాలకు వెళ్ళుచున్న 16 మంది విద్యార్థులతో కలిసి పాఠశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ మండల విద్యాధికారి ఎస్ శోభారాణి ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సానికి నీలమట్టమైన ఇల్లు

## ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం..



**రేగొండ జూన్ 22 పీపుల్స్ డైరీ :** రేగొండ. రేగొండ మండలం రేపాక గ్రామంలో గాలివాన బీభత్సానికి పూర్తిగా నీలమటమైన సంఘటన చోటు చేసుకుంది.. స్థానికుల సమాచారం మేరకు రేగొండ మండలం రేపాక గ్రామంలో సోమవారం ఉదయం భీకరమైన గాలివాన రావడంతో మడప రత్నాకర్ అనే రైతుకు చెందిన రేకుల షెడ్డు పూర్తిగా నేలమట్టమై నిలువ నీడ లేకుండా చేసింది.. గాలివాన వచ్చిన సమయానికి ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. రత్నాకర్ అనే రైతుకు చెందిన ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు రైతు ఆవేదన చెందుతున్నాడు ప్రభుత్వం వెంటనే తమ పరిస్థితిని అర్థం చేసుకొని తమకు ఇంటిని నిర్మించాలా నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ చూపాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# సిసి రోడ్డు ప నులు ప్రారంభం



**మెట్ పల్లి జూన్22: (పీపుల్స్ డైరీ) :** మల్లాపూర్ మండల కేంద్రం లో జువ్వాడి నరసింగరావు సహకారం తో శ్రీ లక్ష్మి –వెంక టేశ్వర స్వామి దేవస్థానం ఎ దురుగా మెయిన్ రోడ్డు నుం డి దేవస్థానం మెట్ల వరకు ఐ దు (5)లక్షల సీ.సీ రోడ్డు ప నులు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు మరియు మాజీ జడ్పి.టి.సి ఎల్లాల జ లపతి రెడ్డి ప్రారంభించారు. మల్లాపూర్ లో సి.సి రోడ్లు మరియు డ్రైనేజీలకు 67 ల క్షలు నిధులు మంజూరు చే యించిన జువ్వాడి నరసింగ రావు కి ప్రత్యేకంగా కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మల్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చి ట్యాల లక్ష్మణ్,ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి,దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంగ రాజం యాదవ్, కాంగ్రె స్ పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య,వన సంర క్షణ సమితి మాజీ చైర్మన్ సి రిపురం రవీందర్,కోటగిరి ఆ నంద్ గౌడ్,మరిపెల్లి మల్ల య్య,మార్కెట్ కమిటీ డైరె క్టర్ నూతిపెల్లి రాజం,ఎర్ర భూమయ్య,వెల్మల రాజరె డ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,కొంపెల్లి రాకేష్,అల్లె చంద్రయ్య,శనిగారపు నరే ష్,కదుర్క రాజేందర్, మొర పు గంగా రాజం,మహమ్మద్ షబ్బీర్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న ఎస్ఐ




**వీణవంక జూన్ 22( పీపుల్స్ డైరీ ) :** మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన గట్టు శ్రీకాంత్ ఉదయం 7 గంటల సమయంలో హిమ్మత్నగర్ గ్రామ బస్ స్టాండ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ టీ ఎస్02యు సి 8715 ట్రైలర్ (డబ్బా) నెంబర్ టీ ఎస్ 02యు సి 8716 ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఆవల తిరుపతి తెలిపారు

పీపుల్స్‌డైరీ
వరంగల్
మంగళవారం, 23 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 109


# సైదాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా చాడ కొండాల్ రెడ్డి నియామకం

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు**



**సైదాపూర్ జూన్ 22 ( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దుద్దునపల్లి గ్రామానికి చెందిన చాడ కొండల్ రెడ్డి ని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నాకు మద్దతు తెలిపిన కార్యకర్తలకు నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపిన చాడ కొండాల్ రెడ్డి తన ఎన్నికకు సహకరించిన టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, హుస్నాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు చాడ కొండారెడ్డి

# కుందనపల్లిలో గుర్తుతెలియని వృద్ధుడి మృతి



**మేడ్చల్ కీసర జూన్ 22( పీపుల్స్ డైరీ) :** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందనపల్లి ప్రాంతంలో గుర్తుతెలియని ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 19వ తేదీన కుందనపల్లి ప్రాంతంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓ వృద్ధుడు మృతదేహంగా కనిపించాడు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న కీసర పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ప్రాథమిక విచారణ చేపట్టారు. విచారణలో సదరు వృద్ధుడు గత రెండు నుంచి మూడు రోజులుగా కుందనపల్లి పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూ సంచరిస్తున్నట్లు స్థానికులు వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఇప్పటివరకు మృతుడి పూర్తి వివరాలు గుర్తించలేకపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలపై ఎవరైనా సమాచారం తెలిసిన వారు వెంటనే కీసర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కీసర ఇన్‌స్పెక్టర్ ఏ. ఆంజనేయులు తెలిపారు.

# బాలసదనం ఆకస్మిక తనిఖీ



**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 22 :** జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సోమవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదనంలోని పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కలెక్టర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంలోని మామిడి చెట్లకు కాసిన మామిడి పండ్లను పిల్లలకు పంపిణీ చేశారు. పిల్లలను పలకరించిన కలెక్టర్, భోజనం ఎలా పెడుతున్నారో, పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆహారం బాగా అందిస్తున్నారని, ప్రతిరోజూ పాఠశాలకు వెళ్తున్నామని పిల్లలు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంచి అలవాట్లు అలవర్చుకోవడంతో పాటు క్రమశిక్షణతో, ధైర్యంగా ఉండాలని చెప్పారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. బాలసదనంలో మెనూ ప్రకారం రుచికరమైన, పోషకాహారాన్ని అందించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాలసదనం పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి శారదకు సూచించారు.

# పరిశ్రమల్లో స్థానికులకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, జూన్ 22 :** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్కులో ఉన్న పరిశ్రమలు స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యాలను కోరారు. సోమవారం సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్కులోని ఐలా కార్యాలయంలో పరిశ్రమల యాజమాన్యాలు, ఐలా అధికారులు పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రస్తుతం పార్కులో 120 పరిశ్రమలు ఉత్పత్తి కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఉద్యోగ నియామకాల సమయంలో స్థానికులకు మొదటి అవకాశం కల్పించాలని, రిక్రూట్‌మెంట్ వివరాలను వివిధ మాధ్యమాల ద్వారా స్థానికులకు ముందుగానే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను స్థానిక ప్రజోపయోగ కార్యక్రమాలకు కేటాయించాలని కోరారు. ఈ అంశాలపై మరింత సమగ్రంగా చర్చించేందుకు జూలై మొదటి వారంలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఐలా కమిషనర్ శ్రీనివాస్, డీఈ సురేందర్, విద్యుత్ శాఖ ఏడీ సంజయ్, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్‌కు కొత్త నాయకత్వం..పట్టణ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణ

**మండల అధ్యక్షుడిగా వెన్న రాజు నియామకం...**




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 22 :** హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వెన్న రాజు, హుస్నాబాద్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వడ్డేపల్లి వెంకటరమణలను టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేని సమయంలో కూడా పార్టీ బలోపేతానికి వెన్న రాజు, వడ్డేపల్లి వెంకటరమణలు అంకితభావంతో పనిచేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వెన్న రాజు తన స్వగ్రామమైన మాలపల్లిలో తన సతీమణి వెన్న స్వర్ణలతను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకున్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. మరోవైపు హుస్నాబాద్ మున్సిపల్-2026 ఎన్నికల్లో వడ్డేపల్లి వెంకటరమణ కీలక పాత్ర పోషించారు. మున్సిపాలిటీలో 20 వార్డుల్లో 16 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. వి. వెంకటరమణ, వెన్నరాజు ల నియామకంపై హుస్నాబాద్ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, హుస్నాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# ఘనంగా తమిళనాడు సీఎం జన్మదిన వేడుకను నిర్వాహించన అభిమాని

**కమలాపూర్ జూన్ -22( పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలో శనిగరపు రోహిత్ ఆద్వర్యంలో జోసెఫ్ విజయ్ జన్మదిన వేడుకను కమలాపూర్ కేంద్రం లోనీ అంబేద్కర్ సర్కిల్ లో కేక్ కాట్ చేసి అనంతరం పండ్లు పంపిని చెసి ఘనంగా నిర్వాహించారు. శనిగరపు రోహిత్ ఈ కార్యక్రమంను ఉదేశించి మాట్లాడుతు .సి, జోసెఫ్ విజయ్ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బావజలం గల వ్యక్తి అంబేద్కర్ స్పూర్తితో ప్రజలలోకి వెల్లి తమిళనాడు రాష్ట్రం ముఖ్యమంత్రి మన దళపతి విజయ్ పుట్టినరోజు వేడుకను కమలాపూర్ లోనీ అంబేద్కర్ వీగ్రహం దగ్గర జన్మదిన వేడుకను రాజకీయ పార్టీలకు అతీతంగ ప్రతీ ఒక్కరు ఈ వేడుకలో పాలుగ్గొనడాం చాల సంతోషంగా ఉంధి మనం దేవుడు లా కొలుస్తున డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వీగ్రహలా రక్షణ కోసం తమిళనాడు రాష్ట్రంలో ఒక్క కొత్త చట్టాని ప్రవేశ పెట్టారు. విజయ్ అది ఎవ్వరైనా అంబేద్కర్ వీగ్రహం నీ పగలగోడితే పది లక్షలు రూపాయాల జరిమానా ఒక సంవత్సరం జైలు శిక్ష ప్రభుత్వ ఉద్యోగం రాదు కుటుంబంలో ఏవరికైన ప్రభుత్వ ఉద్యోగి ఉంటే తోలగిస్థారు మరి ఇలాంటి చట్టలను దేశం మొత్తం కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు ఈచట్టంను పుర్తిస్థాయి లో అమలు చెయ్యలని డిమండ్ చేసారు. అంబేద్కర్ దేశం కోసం తన జీవితతం కష్టపడారు తన త్యాగాలకు ఆశాయలకు విలువ నీచ్చి అమహానియుని విగ్రహాలను కాపడాడం మన అందరి బాద్యత వ్యవహారించాలని అన్నారు. ఈకార్యక్రమం లో శనిగరపు ప్రశాంత్,పుల్ల యశ్వంత్,మట్లా సాయి,కార్తీక్,కలకోటి రాము,పుల్ల సజిత్,నవీన్,హర్షవర్ధన్,పులి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడితో కలిసి రెండేళ్ల కుమారుడి హత్య.. తల్లి అరెస్ట్ ప్రియుడు అరెస్ట్

**జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి**



**మేడ్చల్ కీసర, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో సంచలనం సృష్టించిన రెండేళ్ల బాలుడు హత్య కేసును పోలీసులు ఛేదించారు. బాలుడి తల్లి తన ప్రియుడితో కలిసి కుమారుడిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలడంతో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కీసర మండలం చిర్యాల గ్రామంలోని ఈడెన్ గార్డెన్స్‌కు చెందిన రంగా స్వామి తన రెండేళ్ల కుమారుడు రంగా హరికృష్ణ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు జూన్ 13న ఫిర్యాదు చేశాడు. మే 29న బాలుడు ప్రమాదవశాత్తు పడిపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడని తల్లి రంగా జ్యోతి కుటుంబ సభ్యులకు తెలిపింది. అనంతరం ఆసుపత్రికి తరలించగా బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే ఘటనపై అనుమానం వ్యక్తం చేసిన కీసర పోలీసులు కేసును లోతుగా దర్యాప్తు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలను పరిశీలించగా జ్యోతి, మొగిళ్ల నవీన్ మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన రోజు నవీన్ ఇంటికి వచ్చినట్లు, అనంతరం బాలుడిని ఆసుపత్రికి తరలించడంలో కూడా పాల్గొన్నట్లు విచారణలో తేలింది. అనుమానాస్పద పరిస్థితుల నేపథ్యంలో జూన్ 19న బాలుడి మృతదేహాన్ని వెలికితీసి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక కోసం పోలీసులు ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో నిర్వహించిన విచారణలో తమ అక్రమ సంబంధానికి బాలుడు అడ్డుగా ఉన్నాడని భావించిన జ్యోతి, నవీన్ ముందస్తు కుట్ర పన్ని బాలుడిని హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. దర్యాప్తులో భాగంగా నవీన్ బాలుడిని నేలపై బలంగా కొట్టగా, జ్యోతి సహకరించినట్లు వెల్లడైంది. అనంతరం ప్రమాదవశాత్తు జరిగిన ఘటనగా నమ్మించే ప్రయత్నంలో భాగంగా బాలుడిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మొగిళ్ల నవీన్, రంగా జ్యోతిని అరెస్ట్ చేసిన పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.

# బోగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో పౌరసరఫరాల శాఖ ఆకస్మిక తనిఖీలు

- బియ్యం నాణ్యత, నిల్వలపై ప్రత్యేక దృష్టి -
- ప్రభుత్వ సరఫరాల పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు



**కీసర మేడ్చల్ జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** విద్యార్థులకు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆహార ధాన్యాలు నాణ్యంగా చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు బోగారంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (బాయ్స్ హాస్టల్)తో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్వాలిటీ కంట్రోల్ (QC) మేనేజర్ ఎం.ఏ. రషీద్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం హాస్టల్‌ను సందర్శించింది. విద్యార్థులకు అందిస్తున్న బియ్యం నాణ్యత, నిల్వల నిర్వహణ, గోదాముల పరిస్థితి, ఆహార పదార్థాల వినియోగ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. తనిఖీల సందర్భంగా గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం సంచులను పరిశీలించిన అధికారులు, వాటి నాణ్యత ప్రమాణాలను పరీక్షించేందుకు నమూనాలను సేకరించారు. బియ్యంలో తేమ శాతం, గింజల నాణ్యత, కల్తీ లేకుండా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించినట్లు సమాచారం. అలాగే ప్రభుత్వ మార్గదర్శకాలకు అను గుణంగా ధాన్యాలను భద్రపరుస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సరఫరాలు, ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. రికార్డులు, స్టాక్ వివరాలను తనిఖీ చేసి, సరఫరాల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న ఆహార ధాన్యాల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షణ చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, ఇతర ఆహార పదార్థాలు లబ్ధిదారులకు నాణ్యంగా చేరేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, నాణ్యత ప్రమాణాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచాయి.

# విద్యార్థులను వేధించిన ప్రధానోపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ



**పటాన్‌చెరు, జూన్ 22 :** ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థులను వేధింపులకు గురిచేస్తూ, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఇస్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమస్యలు, ప్రధానోపాధ్యాయురాలి వేధింపులపై ఎస్ఎఫ్ఐ నాయకులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, సమస్యల గురించి ప్రశ్నిస్తే ప్రధానోపాధ్యా యురాలు అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు, ప్రశ్నించిన వారికి టీసీ ఇచ్చి పాఠశాల నుంచి పంపిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టి, మండల విద్యాశాఖ అధికారిని వెంటనే పాఠశాలకు రావాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలన్నింటినీ వారం రోజుల్లో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఎస్ఎఫ్ఐ అండగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల పట్ల అమానుషంగా, అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్, విద్యార్థి నాయకులు శ్రావణి, ప్రేమ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకు ఆధునిక హంగులు

(మొదటి పేజీ తరువాయి)



'స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0' కింద తెలంగాణలోని భువనగిరి కోటను ఎంపిక చేసింది. ఈ పథకం ద్వారా "భువనగిరి ఫోర్ట్ ఎక్స్‌పీరియన్షియల్ జోన్" ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.56.81 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. భువనగిరి ఖిల్లా పక్కనే ఉన్న హైదరాబాద్-వరంగల్ 165వ నేషనల్ హైవే నుంచి కోట వద్దకు దాదాపు కిలో మీటరు దూరం వరకు రోప్‌వే ఏర్పాటు చేయనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే.. రాష్ట్రంలో తొలి రోప్‌వేగా ఇది గుర్తింపు సాధించనుంది.

ట్రెక్కింగ్ ప్రాధాన్యమున్న ప్రాంతాల్లో భువనగిరి కోట ఒకటి కాగా.. ప్రస్తుతం కోటపైకి చేరడానికి దాదాపు గంట సమయం పడుతోంది. చాలా మంది టూరిస్టులు ఈ కోటను సందర్శిస్తుంటారు. ఈ నేపథ్యంలో టూరిస్టులకు కొత్త అనుభూతిని ఇచ్చేందుకు రోప్ వే నిర్మాణ పనుల కొనసాగుతున్నాయి. ఇందుకోసం రెండు దఫాలుగా సుమారు ఐదెకరాల ప్రైవేటు భూములను సేకరించి నిర్వాసితులకు సుమారురూ. 4 కోట్ల పరిహారం అందజేశారు. ఈ మేరకు బేస్ క్యాంప్, రోప్వే పిల్లర్ల పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుత మెట్ల మార్గంలో అవసరమైన చోట నూతన మెట్లను చెక్కుతున్నారు. అన్ని ద్వారాలకు, ఇతర కట్టడాలకు మరమ్మతులు చేయనున్నారు. ఈ ఆధునికీకరణ పనులను దంగు సున్నంతో చేపట్టడం విశేషం. ఖిల్లాపై బేస్ క్యాంపు వద్ద రెస్టారెంట్లు, గ్రీనరీ సౌకర్యాలను కల్పించనున్నారు. నల్లగొండ రోడ్డులో ఉన్న ఖిల్లా ప్రధాన మార్గాన్ని ఆధునికరించనున్నారు. రూ. 30కోట్ల వ్యయంతో ఖిల్లా పై స్విమ్మింగ్ పూల్, వివాహాలకు అనువుగా డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం నిర్మాణాలు చేపడుతున్నారు.

భువనగిరి ఖిల్లా వద్ద జరుగుతున్న రోప్ వే పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోటపై నిర్మిస్తున్న రోప్‌వే, హోటల్, పార్కింగ్ వసతులు, విశ్రాంతి గదులు, పిల్లల ఆట స్థలం, కోట పునరుద్ధరణ పనులు, కేఫెటేరియా, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, పర్యాటకులకు అవసరమైన ఇతర వసతుల పురోగతిని అధికారులతో కలిసి సోమవారం సమీక్షించారు. ఖిల్లా వద్ద సాగుతున్న పనులన్నింటినీ రానున్న అక్టోబర్ 2వ తేదీ, గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, అవసరమైతే రాత్రింబగళ్లు షిఫ్టుల వారీగా పనులు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. భువనగిరి కోట చారిత్రక వైభవాన్ని ఏమాత్రం దెబ్బతీయకుండా, దానికి ఆధునికంగా నిర్మాణాలు ఉండాలని అన్నారు. ఈ రోప్ వే పూర్తి అయితే ఖిల్లా పైకి గంటకు 300 మంది పర్యాటకులు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ రోప్ వే సెకండ్ కు 6 మీటర్ల గరిష్ట వేగంతో సాగుతుంది.

# నీరుకుళ్లలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

- టీపీఎస్‌ను పెద్దాపురానికి తరలించొద్దు
- హనుమకొండ కలెక్టర్‌కు మూడు గ్రామాల ప్రజల వినతి





**పీపుల్స్‌డైరీ-ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్)ను పెద్దాపురం గ్రామానికి తరలించే ప్రతిపాదనను వెంటనే విరమించి, నీరుకుళ్లలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాల ప్రజలు సోమవారం హనుమకొండ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామాల భవిష్యత్తు, విద్యార్థుల విద్యా హక్కులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రంలో నీరుకుళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్-5లో 4 ఎకరాల 7 గుంటల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని తెలిపారు. ఒకవేళ ఆ భూమిలో కొంత భాగం అన్యాక్రాంతమై ఉంటే దానిని తిరిగి స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అదనంగా భూమి అవసరమైతే గ్రామ ప్రజలుగా తామే సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. భూమి కొరత ఉందని తమకు ఎలాంటి లిఖితపూర్వక సమాచారం ఇవ్వలేదని, భూమి సమకూర్చుకునేందుకు అవకాశం కూడా కల్పించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా టీపీఎస్‌ను మరో గ్రామానికి తరలించే నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కావున టీపీఎస్‌ను నీరుకుళ్ల గ్రామంలోనే ఏర్పాటు చేయాలని, ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు తగిన గడువు ఇవ్వాలని, నీరుకుళ్లను అనర్హంగా పరిగణించిన కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. తుది నిర్ణయం తీసుకునే ముందు మూడు గ్రామాల ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అశ్వారావుపేట అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి

- మరోసారి భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగిద్దాం
- దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు





**అశ్వారావుపేట, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అని దమ్మపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్ పేర్కొన్నారు. స్వార్థరహిత రాజకీయాలకు ప్రతీకగా, నీతి, నిజాయితీ, సేవాభావాలకు నిలువెత్తు నిదర్శనంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ప్రజాసేవనే పరమావధిగా భావిస్తూ కంటికి నిద్ర లేకుండా, ఒళ్లుకు విశ్రాంతి లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు జారే ఆదినారాయణ అని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శాసనసభలో నియోజకవర్గ సమస్యలను పాట రూపంలో వినూత్నంగా ప్రస్తావించి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఎమ్మెల్యేగా జారే ఆదినారాయణ నిలిచారని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించిన తొలి ఎమ్మెల్యేగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఇది నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, రహదారులు, డ్రెయిన్లు, పంచాయతీ భవనాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని తెలిపారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ ఐక్యంగా పనిచేసి జారే ఆదినారాయణను మరింత మెజారిటీతో గెలిపించి అశ్వారావుపేట అభివృద్ధి ప్రస్థానాన్ని కొనసాగించాలని కాక రమేష్ పిలుపునిచ్చారు .



# ఆ ప్రాజెక్టుకు సహకరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. భూ సేకరణ, యుటిలిటీల బదలాయింపు తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర మంత్రికి హామీ ఇచ్చారు. దేశ భద్రత, రక్షణకు సంబంధించిన ప్రాజెక్టు కావడంతో రాష్ట్రం తరఫున అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

భారత వైమానిక దళం విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను భారీ స్థాయిలో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో, ప్రయాణికుల కోసం సివిల్ ఏవియేషన్ టెర్మినల్, కార్గో సదుపాయాలు, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ కేంద్రాలు, హ్యాంగర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీంతో పాటు అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థలు తమ హ్యాంగర్లను ఏర్పాటు చేసుకునేలా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మధ్యప్రాచ్య ప్రాంతంలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్‌లైన్స్‌కు ప్రత్యామ్నాయ కేంద్రంగా ఆదిలాబాద్ ఎదిగే అవకాశాలు ఉన్నాయని సీఎం అభిప్రాయపడ్డారు.

అలాగే మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో, డీఆర్‌డీఎల్ ప్రతిపాదించిన కీలక రక్షణ ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర రక్షణ మంత్రిని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# రాములు కుటుంబానికి పలువురి పరామర్శ




**వరంగల్ జూన్ 22 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ జిల్లాలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మండల పరశురాములు, నరసింహ రాములు తండ్రి గారైన మండల రాములు ఇటీవల మరణించారు. సోమవారం జరిగిన సంతాప సభ కార్యక్రమంలో నేషనల్ యూత్ అవార్డు గ్రహీత శాంతి సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు నరహరి సుధాకర్ రెడ్డి, ఎక్స్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, నేషనల్ యూత్ అవార్డ్ గ్రహీత, కృప స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఎస్ వేణుగోపాల్, స్పందన సర్వీస్ సొసైటీ అధ్యక్షులు చొప్పరి సోమయ్య, లార్డ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నారగోని నరేష్ హాజరై పరశురాములు నరసింహ రాములు ను పరామర్శించారు.

# ఒలింపిక్ క్రీడాకారులకు దుబ్బ రాము శుభాకాంక్షలు



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఈసీ సభ్యుడు, ఫెన్సింగ్ క్రీడా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దుబ్బ రాము ఒలింపిక్ క్రీడాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టే ఒలింపిక్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి భారతదేశానికి మరిన్ని విజయాలు, పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో తమ లక్ష్యాల వైపు పయనించి దేశానికి కీర్తి తీసుకురావాలని కోరారు. ఒలింపిక్ క్రీడలు యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయని, క్రీడా స్ఫూర్తి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వంతో పాటు క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసి క్రీడారంగ అభివృద్ధికి తోడ్పడాలని దుబ్బ రాము అభిప్రాయపడ్డారు. ఒలింపిక్ క్రీడాకారులు తమ ప్రతిభతో దేశ గౌరవాన్ని మరింత పెంచి, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

# బెంగళూరు Vs హైదరాబాద్.. ఏ సిటీ బెస్ట్..?

**పీపుల్స్ డైరీ - హైదరాబాద్ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్, కర్ణాటక రాజధాని బెంగళూరు రెండూ భారత్ లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నగరాలు. బెంగళూరు జనాభా కోటీ 50 లక్షల మంది వరకు ఉండగా.. హైదరాబాద్ జనాభా కోటీ 20 లక్షల మంది వరకు ఉన్నారు. బెంగళూరు మహా నగరం ప్రస్తుతం భారత్ లోని మెట్రో నగరాల్లో మూడో స్థానంలో ఉంది. ముంబై, ఢిల్లీ తర్వాత బెంగళూరు ఉంది. ఇక హైదరాబాద్ నాలుగోస్థానంలో ఉంది. హైదరాబాద్ ను మిని ఇండియా అని పిలుస్తుంటారు. ఇక్కడ అనేక భాషలు మాట్లాడే ప్రజలు నివసిస్తున్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు బిహార్, యూపీ, పశ్చిమ్ బెంగాల్ రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది ఉద్యోగం, ఉపాధి కోసం ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు.

మరోవైపు బెంగళూరులో కన్నడ, తెలుగు, తమిళం భాషలు మాట్లాడే ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు తక్కువగానే కనిపిస్తుంటారు. ఐటీ, స్టార్టప్ రంగాలు పెరిగిన నేపథ్యంలో లక్షలాది మంది బెంగళూరుకు వలస వస్తుంటారు. ఇక హైదరాబాద్ తో పోల్చుకుంటే.. బెంగళూరులో ఇంటి అద్దెలు, రోజూవారీ ఖర్చులు ఎక్కువని సమాచారం.. అందుకే హైదరాబాద్ ను అందరూ బడ్జెట్ ఫ్రెండ్లీ అని పిలుస్తున్నారు. అయితే బెంగళూరుకు ప్లస్ పాయింట్ ఇక్కడి వాతావరణం.. ఇక్కడ 365 రోజులూ చల్లని, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. కానీ హైదరాబాద్ లో సాధారణంగా పొడి వాతావరణం ఉంటుంది. వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి.

అయితే ఇప్పుడు ఓ యువ ఉద్యోగి రెడ్డిట్ మాధ్యమంలో పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీంతో బెంగళూరు జం హైదరాబాద్ పై లైవ్ డిబేట్ నడుస్తోంది. భారత్ లోనే రెండు పెద్ద టెక్నాలజీ హబ్ లుగా ఉన్న ఈ నగరాలపై డిబేట్ నడుస్తోంది. రీసెంట్ గా బెంగళూరు నుంచి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ అయిన ఓ ఉద్యోగి.. హైదరాబాద్ లో తన 5 నెలల అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ లో వేసవిలో అనేకసార్లు పవర్ కట్స్, వేడి వాతావరణం కారణంగా ఇబ్బంది పడినట్లు తెలిపారు. అదే బెంగళూరులో ఏడాది పొడవునా చల్లని వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు.

ఇక బెంగళూరు రోడ్లతో పోల్చితే హైదరాబాద్ రోడ్లు బెటర్ అని యూజర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇక్కడ పాట్ హోల్స్ తక్కువేనని తెలిపారు. హైదరాబాద్ లో ఫుడ్ సూపర్ అని అలాగే ఇక్కడి లోకల్ ప్రజలు చాలా ఫ్రెండ్లీగా ఉంటారని హిందీ, తెలుగు మాట్లాడతారని.. కానీ బెంగళూరులో ఎక్కువగా ఇంగ్లీష్ మాట్లాడతారని తెలిపారు. అలాగే బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్ లో ట్రాఫిక్ కూడా తక్కువేనని తెలిపారు.

అయితే అతని పోస్టుపై నెటిజన్ల నుంచి మిక్స్‌డ్ రియాక్షన్స్ వస్తున్నాయి. కొందరు హైదరాబాద్ కు పాజిటివ్ గా మాట్లాడుతుంటే.. మరికొందరు బెంగళూరు నగరాన్ని సమర్థిస్తున్నారు. దాంతో ఈ రెడ్డిట్ పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.



## ఫర్టిలైజర్, విత్తన దుకాణాల్లో తనిఖీలు

**ఆత్మకూరు, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** వానాకాలం సీజన్ నేపథ్యంలో ఆత్మకూరు మండలం లోని ఫర్టిలైజర్, విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ఎస్సై తిరుపతి సోమవారం సంయుక్తంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, విత్తనాల ఇన్వాయిస్‌లను పరిశీలించి యజమానుల నుంచి వివరాలు సేకరించారు. రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో లాట్ నంబర్‌తో కూడిన రసీదు తప్పని సరిగా ఇవ్వాలని, ఆ రసీదులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవా ల్సింది గా అవగాహన కల్పించాలని దుకాణదారులకు సూచించారు. లూజ్ పత్తి విత్తనాలు, బీటీ-3 పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని రైతులకు సూచించారు. గ్రామాల్లో అక్రమంగా విత్తనాలు విక్రయించే వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని కోరారు. అధీకృత లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించిన ఆయన, 60-70ఎంఎం వర్షపాతం నమోదైన తర్వాతే పత్తి విత్తనాల విత్తకం చేపట్టాలని రైతులకు సూచించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ పనులు వేగవంతం చేయాలి: ఏడీఆర్డీఓ



**ఆత్మకూర్, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కామారం, లింగమడుగుపల్లి గ్రామాల్లో చేపడుతున్న ప్లాంటేషన్ పనులను అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి ఈ ఏడాది 66,850 మొక్కల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఇందులో 46,795 మొక్కలు హోమ్‌స్టెడ్ కింద పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మిగిలిన మొక్కల కోసం గుంతల తవ్వకం త్వరగా పూర్తి చేసి వర్షాకాలంలో నాటేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం కామారం గ్రామంలో ఈజీఎస్ ద్వారా దేవేందర్ పొలంలో సాగు చేస్తున్న మామిడి తోటను, లింగమడుగుపల్లిలో రాజేశ్వరరావు భూమిలో నాటిన జామాయిల్ మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, ఈసీ రాము, టీఏ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ సీటుతో ఫ్రోబెల్ విద్యార్థి ఘనత

### జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఏఐఆర్ 646వ ర్యాంకు



**గణపురం, జున్ 22 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ పూర్వ విద్యార్థి అక్షయ్ సందేశ్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో అఖిల భారత స్థాయిలో 646వ ర్యాంకు సాధించి ప్రతిష్ఠాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సోమవారం అతడిని ఘనంగా సన్మానించింది. మండల కేంద్రానికి చెందిన రాచర్ల రామకృష్ణ రాధిక దంపతుల కుమారుడైన అక్షయ్ సందేశ్ సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ... అక్షయ్ విజయం అతని కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని, ప్రస్తుత విద్యార్థులకు అతడు ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ శివ శంకర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటగలరని అక్షయ్ నిరూపించాడన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం డైరెక్టర్లు ఎల్.యాదగిరి, ఎస్.జగన్‌రెడ్డి, ఉపాధ్యాయులు అక్షయ్‌ను అభినందించి శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సత్కరించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై కృషి చేద్దాం : ఎస్ఐ



**మొగుళ్ళపల్లి, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొరికిశాల మోడల్ స్కూల్ లో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో. ఎస్సై పాల్గొని మాట్లాడుతూ. నిషేధిత మత్తు పదార్థాలు అయినటువంటి గంజాయి, డ్రగ్స్, లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు విద్యార్థులు అలవాటు పడితే తమ భవిష్యత్తు చిన్నాభిన్నమవుతుందని, మాదకద్రవ్యాల వినియోగం సమాజంలో, యువతను నాశనం చేస్తోందనీ. మన అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని. ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై మాదకద్రవ్యాల నిర్ములన దిశగా కృషి చేయాలని మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే విద్యార్థులు వెంటనే టోల్ ఫ్రీ నంబర్స్ డయల్ 100 నంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలను ఎవరైనా రవాణా చేసినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కుమార్



**చిట్యాల, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండలం సుబ్బక్క పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రాంచందర్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కమిటీ వేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా రేణుకుంట్ల కుమార్, ప్రధాన కార్యదర్శి గా మాట్ల పెద్ద రవి ఉపాధ్యక్షులు గా రేణుకుంట్ల బాబురావు కార్యదర్శి రేణుకుంట్ల రాజకుమార్ సహాయ కార్యదర్శిగా మాట్ల చిన్న రవి ప్రచార కార్యదర్శి గా రేణుకుంట్ల రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పేదలకు పట్టాలిచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### డబుల్ బెడ్ రూములు అర్హులైన పేద ప్రజలకు పంచాలి - సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా



**మట్టెవాడ, జూన్ 22 (పీపుల్స్ డైరీ):** సిపిఐ ఖిలావరంగల్ మండల సమితి అద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా పాల్గొని మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల స్థలాల కోసం పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్నా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవా లని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా పేదలకు పంచడానికి కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను త్వరగా పేద ప్రజలకు పెంచాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. ఇటీవల పేదల ఇండ్లను కూల్చడం ఏమైనా చర్య అని పేదల ఇండ్లను కూల్చితే ఊరుకునేది లేదని ఈనెల 27న వరంగల్ జిల్లా హనుమకొండ జిల్లా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం ఉంటుందని పేదల నుండి ఇండ్ల స్థలాల కోసం అప్లికేషన్స్ స్వీకరించి జూన్ 6న ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పేద ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు పంచాలని లేకపోతే భవిష్యత్తులో అనేక పోరాటాల కొనసాగిస్తామని బాషుమియా హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంగి ఏలేందర్, జిల్లా సమితి సభ్యులు ఓర్సు రాజు, తాళ్ళపల్లి జాన్ పాల్, సుంకరి భవాని, బెజ్జంకి యాకాంబ్రచారి, ల్యాదల్ల శరత్, దామెర కృష్ణ, చిట్యాల సువర్ణ, నల్లతీగల కుమార్, రాచర్ల రాజేందర్, యాకుబ్ డి.సాంబమూర్తి చిరంజీవి దుమాల పద్మ, సారంగం, శంషుద్దీన్, తస్లీం తదితరులు పాల్గొన్నారు.


## డీటీఓ వెంకన్న ఘటనపై విచారణకు ఆదేశాలు

### ప్రభుత్వం సీరియస్.. జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు బాధ్యతలు

**గణపురం, జున్ 22 (పీపుల్స్ డైరీ) :** విధి నిర్వహణలో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) ఎం.వెంకన్న మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు సమగ్ర విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ట్రాన్స్‌పోర్ట్, రోడ్లు--భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామ శివారులోని ఆర్టీఓ కార్యాలయం సమీపంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొనడంతో వెంకన్న మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనకు దారితీసిన పరిస్థితులు, ప్రమాదానికి గల కారణాలు, విధి నిర్వహణలో ఉన్న అధికారుల భద్రతా అంశాలను పరిశీలించేందుకు హైదరాబాద్‌లోని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం. చంద్రశేఖర్ గౌడ్ ను విచారణ అధికారిగా నియమించింది. విచారణ అనంతరం పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫీల్డ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాలు, భద్రతా పరికరాలు, వాహనాల తనిఖీ ప్రక్రియల్లో అవసరమైన మార్పులపై సిఫార్సులు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డీటీఓ వెంకన్న మృతి రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఉద్యోగుల్లో తీవ్ర విషాదాన్ని నింపగా, ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఎంవీఐ వెంకన్న మృతి అత్యంత బాధాకరం

### శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి



**గణపురం, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో భూపాలపల్లి జిల్లా మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) వెంకన్న మృతి చెందడం అత్యంత విషాదకరమని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన వెంకన్న మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. భూపాలపల్లి రవాణా శాఖ కార్యాలయం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అతివేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొనడంతో వెంకన్న అక్కడికక్కడే మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. వెంకన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మధుసూదనా చారి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని వారికి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

**పీపుల్స్‌డైరీ-మామునూరు :** మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.బాలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆర్ట్ అఫ్ లివింగ్ వారి అధ్యర్యంలో యోగ సాధన చేయడం జరిగింది. ఆర్ట్ అఫ్ లివింగ్ మెంబర్ భాస్కర్ యోగాసానాలు సాధన చేయించి,మాట్లాడుతూ యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి. యోగా మనసు, శరీరం, ఆలోచన, క్రియల ఐక్యతను సూచిస్తుంది. ఇది మన ఆరోగ్యం, శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదు.. ఇది మీతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం” అని అన్నారు. యోగతో అద్భుతమైన పురోగతి సాధించవచ్చని తెలియజేసారు. అసిస్టెంట్ కమాండెంట్ బాలయ్య మాట్లాడుతూ...మన శరీరరంలో అనేక సమస్యలకి ఒత్తిడే ప్రధాన కారణం.యోగా చేయడం వలడం వల్ల ఒత్తిడి చాలా వరకూ దూరమవుతోంది. దీని వల్ల అనేక సమస్యలు దూరమవుతాయి. నిద్రలేమి, మానసిక సమస్యలు అన్ని కూడా యోగాతో దూరమవుతాయి. దీని కారణంగా గుండె సమస్యలు, బీపి వంటి సమస్యలు కూడా దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరంలో మంచి ఫ్లెక్సిబిలిటి వస్తుంది.కూర్చుని పనిచేసేవారికి వచ్చే నడుము నొప్పి, మెడనొప్పులు వంటివి కూడా యోగాతో దూరమవుతాయని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ ఈ.వీరన్న, జె.రాజేందర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్,రాజ్ కుమార్, కృష్ణ, అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు వైష్ణవి పాల్గొన్నారు.”




## డీటీవో మృతితో రవాణా శాఖలో విషాద ఛాయలు

**ఆర్టీవో కార్యాలయం ఎదుటే ఘోర ప్రమాదం**

**కుటుంబంలో తీరని విషాదం..**

**అధికార వర్గాల్లో దిగ్భ్రాంతి**



**గణపురం, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** విధి నిర్వహణలో నిమగ్నమైన జిల్లా రవాణా శాఖ ఉన్నతాధికారిని మృత్యువు బొగ్గు టిప్పర్ రూపంలో వెంటాడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ డీటీవో వెంకన్న సోమవారం ఉదయం గణపురం మండలం చెల్పూర్ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కళ్లెదుటే జరిగిన ఈ ప్రమాదం స్థానికులను, సహోద్యోగులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. డీటీవో వెంకన్న సోమవారం ఉదయం కర్కపల్లి ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేని ఓ హార్వెస్టర్‌ను సీజ్ చేసి చెల్పూర్‌లోని ఆర్టీవో కార్యాలయానికి తరలించారు. కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద సీజ్ చేసిన వాహనాన్ని లోపలికి పంపించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సమయంలో భూపాలపల్లి వైపు నుంచి అతివేగంగా వచ్చిన బొగ్గు టిప్పర్‌ను గమనించారు. దానిని ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే అదుపు తప్పిన లారీ ముందున్న హార్వెస్టర్‌ను, పక్కనే నిలిపిన డీటీవో కారును ఢీకొంటూ వెంకన్నపైకి దూసుకెళ్లింది. లారీ చక్రాలు ఆయనపై నుంచి వెళ్లిపోవడంతో తీవ్ర గాయాలపాలైన వెంకన్న అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా స్వస్థలమైన వెంకన్న 2012లో ఏఎంవీఐగా రవాణా శాఖలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఇటీవల బదిలీపై జగిత్యాల జిల్లా నుంచి వచ్చి ఈ నెల 4న భూపా లపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ డీటీవోగా బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరి కనీసం నెల రోజులు కూడా గడవకముందే ఆయన మృతి చెందడం సహోద్యోగులను కలచివేసింది. ప్రస్తుతం హన్మకొండలో నివాసముంటున్న వెంకన్న త్వర లోనే కుటుంబంతో భూపాలపల్లికి మారాలని భావించినట్లు తెలిసింది. అంతలోనే ఈ విషాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## సీసీ నిర్మాణం పనులను తక్షణమే అమలు చేయాలి

### వార్డు మెంబెర్ యార యాదమ్మ



**మొగుళ్ళపల్లి, జూలై 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఇసిపేట గ్రామంలోని ఆరో వార్డులో ఉన్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టి సమస్యను తక్షణమే పరిష్కరించాలని వార్డు మెంబర్ యారా యాదమ్మ తెలిపారు. మొగుళ్ళపల్లి మండలం లోని ఇస్సిపేట గ్రామంలోని 6వ వార్డులో సీసీ రహదారి నిర్మాణం చేపడతామని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని 6వ వార్డు సభ్యురాలు యార. యాదమ్మ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. ఆమె మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో 6వ వార్డులో మోకాళ్ల లోతు వరకు నీరు నిల్వ ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, చిన్నా రులు నిత్యావసర కార్యక్రమాల కోసం బయటకు వెళ్లడానికే ఇబ్బందులు పడుతున్నారని, వర్షపు నీరు, మురుగునీరు రహదారులపై నిల్వ ఉంటుందని, 6వ వార్డు సమస్యలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి, అనంతరం ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టి ఇస్సిపేట గ్రామంలోని 6వ వార్డులో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించి శాశ్వత పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# నేను పేదల పక్షపాతి మీకు న్యాయం చేస్తా!

## ఆజంజాహి మిల్లు కార్మికులకు భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**మట్టెవాడ, జూన్ 22 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ఆజంజాహి మిల్లు కార్మికులు తమకు చెందిన కార్మిక భవన్ స్థలాన్ని రక్షించాలని, ఆ భూమిలో ఎలాంటి ప్రైవేట్ నిర్మాణాలకు అనుమతించవద్దని వారు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుని వారి నివాసంలో కలిసి కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ నేను పేదల పక్షపాతిని.. మీకు న్యాయం చేస్తానని తెలిపారు. కార్మిక భవన్ స్థలం కార్మికులకే చెందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళి తెలిపారు. అవసరమైతే అక్కడే కొత్త భవనం నిర్మాణానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆ తరువాత రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను, విజ్ఞప్తులను మాజీ ఎమ్మెల్సీ మురళి స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రజల బాధలు తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఏ సమస్యలు ఉన్నా ప్రజలు పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని ప్రజలకు ఈ సందర్భంగా కొండా మురళి స్పష్టం చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

## ఎస్సై పోచంపల్లి సతీష్




**చిట్యాల, జూన్ 22 (పీపుల్స్ డైరీ డైరీ) :** అంతర్జాతీయ మాదకద్ర వ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్ తోపాటు మాదకద్రవ్యాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని నేటి యువత మరియు విద్యార్థులు దేశానికి భవిష్యత్తు అని అటువంటి వారు మాదకద్రవ్యాల బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. క్షణికానందం కోసం అలవాటు చేసుకునే డ్రగ్స్ వల్ల శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఈగిల్ ఫోర్స్ సంయుక్తంగా డ్రగ్స్ నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటున్నాయని ఆయన తెలిపారు. పాఠశాలలు కళాశాలల పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. విద్యార్థులందరూ డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పోస్టర్లను నినాదాల బోర్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# చిట్యాలను అసెంబ్లీ నియోజకవర్గం చేయాలి

## మారపల్లి మల్లేష్

**చిట్యాల, జూన్ 22(పీపుల్స్ డైరీ) :** నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలో 69 కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏడు కొత్త పార్లమెంటు స్థానాలు ఏర్పాటు కావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు జరుగుతున్నాయని కొత్తగా ఏర్పాటు చేయబోయే ఎమ్మెల్యే అసెంబ్లీ నియోజకవర్గాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలాన్ని కొత్త నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పాత తాలూకాగా మంచి గుర్తింపు పొందిన చిట్యాలను కొత్త నియోజకవర్గ కేంద్రం చేయాలని ఆయన అన్నారు. సమీప మండలాలైన టేకుమట్ల మొగుళ్లపల్లి రేగొండ గోరికొత్తపల్లి చిట్యాలను కలుపుకొని 5 మండలాలతో కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేసినట్లయితే ఈ ఐదు మండలాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అనేక ప్రజా ఉద్యమాలకు ఊపిరులు ఊది ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో శాంతియుత పోరాటాలు చేస్తూ చిట్యాల మండలం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక పేరు సంపాదించిందని అలాంటి ఉద్యమ పురాతన చరిత్ర గల చిట్యాలను కొత్త నియోజకవర్గం చేయాలని ఆయన కోరారు.

# పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్

**గోవిందరావుపేట, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి పదవులు అనుకోకుండా వాటంతట అవే వరిస్తాయని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు, సోమవారం పసర గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాకుల అశోక హాజరై మాట్లాడుతూ అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేయాలని ఆయన సూచించారు, అంతేకాకుండా పార్టీ పిలుపుమేరకు తూచా తప్పకుండా హాజరై పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బలోపేతం చేయాలని అన్నారు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అవగాహన కల్పించాలని అశోక్ అన్నారు, అనంతరం నూతనంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బైరి అభిలాష్ కు నియామక పత్రాన్ని అశోక్ అందజేశారు, ఈ సందర్భంగా అభిలాష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో యువజన కాంగ్రెస్ నాయకునిగా నియమించినందుకు పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమవుతానని తెలిపారు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సహకరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్ర, ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సార్ ఖా న్ కు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చొప్పదండి వసంతలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బైరి అభిలాష్ ధన్యవాదాలు తెలిపారు



# ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించండి

## 64 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కమిషనర్



**మట్టెవాడ, జూన్ 22 (పీపుల్స్ డైరీ):** గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా అదనపు కమిషనర్ జోనా అన్నారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్‌తో పాటు వివిధ విభాగాలకు చెంది ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందచేసిన దరఖాస్తులను పరిష్కారణర్థం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 26, ఇంజనీరింగ్ 19, రెవిన్యూ 07, హెల్త్ అండ్ శానిటేషన్ 07, నీటి సరఫరా 05 కలిపి మొత్తం 64 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిపి రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో మొసలి

## అటవీశాఖకు అప్పగించిన రైతులు

**కేసముద్రం, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అర్పణపల్లి గ్రామంలో గల ఒక వ్యవసాయ బావిలో మొసలి ప్రత్యక్షమైంది. రైతులు అప్రమత్తంగా వ్యవహరించి మొసలిని సురక్షితంగా పట్టుకొని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మొసలి ఉన్నట్లు గుర్తించిన రైతులు భయాందోళనకు గురికాకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వచ్చేలోపు గ్రామస్తులు గండికోట రాములు కుమార్ గుండెబోయిన సుధాకర్ కలిసి జాగ్రత్తగా మొసలిని బయటకు తీసి బంధించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు మొసలిని స్వాధీనం చేసుకొని సురక్షిత ప్రాంతానికి తరలించారు. రైతుల సమయస్ఫూర్తిని, ధైర్యాన్ని అధికారులు అభినందించారు. బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని, అడవి జంతువులు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు.



# సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

## ఇబ్బందులకు గురి అవుతున్న రోగులు - బిజెపి నాయకులు దేవేందర్ రావు

**గోవిందరావుపేట, జూన్ 23 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఉదయం 10 అయినప్పటికీ ఆసుపత్రిలో సిబ్బంది సకాలంలో రాకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి జిల్లా నాయకులు తక్కలపల్లి దేవేందర్ రావు, కర్ర సాంబశివుడు తెలిపారు. ఈ విషయమై జిల్లా వైద్యాధికారి గోపాలరావు వివరణ కోరగా ఇక ముందు సకాలంలో సిబ్బందిని విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, అంతేకాకుండా రోగులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు



# అక్రమ ఇసుక తరలింపు పట్టించుకోని అధికారులు

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ





**మొగుళ్ళపల్లి, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పోతుగల్లు గ్రామంలోని చలి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. చలువాగులోని అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజిల్లతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం చలివాగులోని ఇసుక క్వారీని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. కొంతమంది అక్రమా ర్కులు వారి స్వలాభం కోసం అక్రమంగా ఇసుకను పట్టణాలకు తరలి స్తూ సొమ్ము చేసుకుంటున్నారని, సమయపాలన లేకుండా ట్రాక్టర్ డ్రైవర్స్ ఇష్టారితిన వాహనాలు నడుపుతున్నారని, తద్వారా ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారని, ఈ దందా ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో తాగు, సాగు నీటికి ఇబ్బందులు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, ఇంత దందా జరుగుతున్న సంబంధిత అధికారు లు స్పందించడం లేదని, ప్రకృతి సంపదను కాపాడే వారు లేరని, ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# మహబూబాబాద్ 20వ వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన కౌన్సిలర్ తేజస్వి

**మహబూబాబాద్, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా వార్డు కౌన్సిలర్ తేజస్వి బానోత్ ముందడుగు వేశారు. వార్డు ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు మున్సిపల్ కమిషనర్, డి.ఈ, ఇతర మున్సిపల్ అధికారులతో కలిసి వార్డులో విస్తృత పర్యటన చేపట్టారు. ఈ పర్యటనలో భాగంగా 20వ వార్డు పరిధిలోని పత్తిపాక, మందుల బజార్, వినాయక తండా, మంగళి కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కలియదిరిగారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, వార్డులో నెలకొన్న పరిస్థితులను అధికారులకు స్వయంగా చూపించి వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తేజస్వి బానోత్ మాట్లాడుతూ.. "20వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మున్సిపల్ అధికారులు మన వార్డుపై ప్రత్యేక దృష్టిసారించి, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి" అని కోరారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి, తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్



**మొగుళ్ళపల్లి, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొరికి శాల మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతినుండి10వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ , బైపిసి, సిఇసి, ఎఇసి లలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఆధునిక సౌకర్యాలు, కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు అర్హత కలిగిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల ఆందోళన

## మూడో రోజూ నల్లబ్యాడ్జీలతో నిరసన

బొగ్గు, బూడిద విభాగాల టెండర్ రద్దు చేయాలని డిమాండ్

**గణపురం, జున్ 22 (పీపుల్స్ డైరీ) :** వైటీపీఎస్‌లోని బొగ్గు, బూడిద నిర్వహణ విభాగాలను మూడేళ్ల కాలానికి రూ.255 కోట్ల వ్యయంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే టెండర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ విద్యుత్ ఉద్యోగుల ఆందోళన కొనసాగుతోంది. కేటీపీపీ టీజీపీఈ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మూడో రోజు కూడా ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బొగ్గు, బూడిద నిర్వహణ విభాగాల ప్రైవేటీకరణ వల్ల సంస్థకు ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ఉద్యోగుల భద్రతతో పాటు భవిష్యత్ ఉపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులు, కీలక కార్యకలాపాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వైటీపీఎస్‌లోని ఈ రెండు విభాగాలను తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం, జెన్కో యాజమాన్యం వెంటనే స్పందించి టెండర్ ప్రక్రియను రద్దు చేసి ఉద్యోగుల ఆందోళనకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీజీపీఈ జేఏసీ నాయకులు, ఇంజనీర్లు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.



# విద్యుత్ షాక్‌తో యువకుడికి తీవ్ర గాయాలు



**కేసముద్రం, జూన్ 22 (పీపుల్స్ డైరీ) :** మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ బోడ గుట్ట తండాకు చెందిన గుగులోతు యాకూబ్(35) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. విద్యుత్ తీగ తగలడంతో యాకూబ్ కుడి భుజానికి చాలా గాయమైంది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఈఎంటి వీరన్న, పైలెట్ ప్రశాంత్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యాకూబ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. 108 సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడారని స్థానికులు అభినందించారు.

# తక్షణమే రైతుల సమస్యలను తీర్చాలి

## ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి - సిపిఐ





**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : సిపిఐ పార్టీ, అఖిల భారత కిసాన్ సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు ఇల్లందు లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఇల్లందు మండల సమితి, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా లో పెంచిన ఎరువుల ధరలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ధరలను వెంటనే నియంత్రించాలని, రైతు బంధును ఓకే దఫాగా జూన్ 30 తారీకు కల్లా రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ రద్దు చేయాలని, నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మే దళారీలపై పి.డి యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల, పెట్రోల్ డీజిల్ పెంపుతో ప్రతి పేదవాడిపై భారం పడుతుంది , పెంచిన ధరలను వెంటనే నియంత్రించాలని వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండంను ఇల్లందు తహసీల్దార్ కి సమర్పించారు. సానుకూలంగా స్పందించి తమ డిమాండ్లను పై అధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి సిపిఐ రాష్ట్ర సమితి కె.సారయ్య మాట్లాడుతూ ప్రస్తుత సాగు ప్రారంభమైన తరుణంలో అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి వల్ల సాగు వ్యయం భారమై రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరకుపోయిందని పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయి పండించిన పంటకు సరైన మద్దతు ధర లేక, ప్రకృతి వైపరీత్యాల వేళ ఆదుకునే దిక్కులేక రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎఐకేఎస్ మండల కార్యదర్శి దారావత్ రాందాస్, తిరక్ నగర్ ఉప సర్పంచ్ షేక్ ఖాసిం, బంటు యాదగిరి, ఆలేం రాఘవేంద్రరావు, పీరయ్య, ఏనప వేంకన్న, కలవల రాజారామ్, శరత్, షేక్ నసీమ్ తదితరులు పాల్గొన్నారు.



## యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి : ఖమ్మం ఏసీపీ

**ఖమ్మం, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : యువత మాదకద్రవ్యాల ఉచ్చులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపి రమణమూర్తి అన్నారు. మత్తుపదార్ధాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నగరంలోని స్టెమ్ పార్క్ జూనియర్ కళాశాల జరిగింది. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతపై మాదక ద్రవ్యాల దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల ప్రభావంతో తాత్కాలిక ఆనందం కోసం గంజాయి వంటి మత్తు పదార్ధాలకు అలవాటుపడితే అనేక రుగ్మతల భారిన పడతారన్నారు. మాదకద్రవ్యాలు సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయవిక్రయాలు అన్నీ క్రిమినల్ నేరాలని కఠినశిక్షలు వుంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వాళ్లు వాటి నుంచి విముక్తి కోసం స్వయంగా ముందుకు వస్తే వారిపై ఎలాంటి నేర విచారణా ఉండదన్నారు. ఉచితంగా వైద్య సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీధర్ పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలి



**ఏన్కూరు, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : ప్రభుత్వం తీసుకవచ్చిన యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేయాలనీ , సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ కోరారు. దీనిపై రైతులకు అవగాహన లేదు . ఎలా బుక్ చేయాలో తెలియడం లేదన్నారు. సర్వర్ కూడా పని చేయడం లేదని ఈ యాప్ వాళ్ళ రైతులకు ఎలాంటి ఉపయో గం లేదని, పాత పద్ధతిలో కొనసాగించాలన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ఎరువుల ధరలు తగ్గించాలని, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. వర్షా భావ పరిస్థితులకు అనుగుణంగా,ప్రత్యామ్నాయ పంటల పై అవగాహన కల్పించాలి.వాటికి బోనస్ ప్రకటించాలని తదితర డిమాండ్స్ పై స్థానిక తహసిల్దార్ కి సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.దీనిలో రైతు సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి రమణ, మండల నాయకులు మదినేని రమేష్, నరేష్, రామకృష్ణ, బసవయ్య, వేంకటేశ్వర్లు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వదలక మాట్లాడుతున్న ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య

### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : భారత రాష్ట్ర సమితి అధినేత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్, తక్కెళ్ళపల్లి రవీందర్ పట్ల అవగాహన రాహిత్యం తో, మిడిమిడి జ్ఞానంతో మాట్లాడిన ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాఖ్యలను ఖండించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బానోతు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ. అధికార దాహంతో మత్తు వదలక మాట్లాడుతున్న కోరం కనకయ్య ఆనాడు తొలి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఇల్లందు ప్రాంతానికి నిధులు మంజూరు చేయలేదని అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని అసలు అభివృద్ధి జరగనప్పు డు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నుండి బీ-ఫామ్ తెచ్చుకొని ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అభివృద్ధి చేసిన ఘనత నాది అని చెప్పుకుంటూ ఎలక్షన్‌లో ప్రచారాలు నిర్వహించిన సాక్షాధారాలు ఇప్పటికి ఉన్నాయని, తమరు మర్చిపోతే ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని హితవు పలికారు. అంతేకాకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుని విమర్శించే స్థాయి నీది కాదు, కేవలం పదవుల కోసం పార్టీలు మారి మీకు, భారత రాష్ట్ర సమితి పార్టీని విమర్శించే స్థాయి అర్హత ఎక్కడ అని ఘాటుగా విమర్శించా రు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఉద్యమ నాయకులు దేవిలాల్ నాయక్, పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ జేకే శ్రీను, మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, పట్టణ మాజీ ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ, పట్టణ నాయకులు పాబోలు కిరణ్, యూత్ విభాగం గిన్నారపు రాజేష్, సత్తాల.హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మీర్జా బేగ్, చాంద్ పాష, రవికాంత్, బిఫిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : రూరల్ ఏసీపీ




**ఖమ్మం, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఏసీపీ మాట్లాడుతూ... విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్ర మత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు, ప్రజలకు కూడా విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై జగదీశ్ పాల్గొన్నారు.

## కొణిజర్ల పీఎస్‌ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ



**ఖమ్మం, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : కొణిజర్ల పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

## ఫ్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

**గోవిందరావుపేట, జూన్ 23 (పీపుల్స్ డైరీ)** : రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి కె సమ్మక్క ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయం సోమవారం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) గొంది దివాకర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎంఈఓ దివాకర్ మాట్లాడుతూ విజ్ఞాపన పత్రంలో పొందుపరిచిన పలు డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఎంఈఓ దివాకర్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఫ్రీ-ప్రైమరీ, పీఎంఎస్ఈ కేంద్రాల విలీన నిర్ణయం అంగన్‌వాడీ వ్యవస్థను బలహీన పరిచే ప్రమాదం ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి తాడ్వాయి ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మారాణి. గోవిందరావుపేట సెక్టార్ అధ్యక్షురాలు ఎన్ ధనలక్ష్మి,పసర సెక్టార్ బాధ్యులు భాగ్యమ్మ,పి శాంత, సిహెచ్ దీప,అరుంధతి, మండలంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడి హెల్పర్స్ టీచర్స్

## అన్నపూర్ణ కంపెనీ మోసానికి అప్పుల ఊబిలో రైతులు...


### న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్న బాధితులు



**కరకగూడెం, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : మండల పరిధిలోని తాటిగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు, అన్నపూర్ణ పేరుతో విత్తనాల సాగు చేపట్టి తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో పంట సాగు కోసం తమ గ్రామానికి వచ్చిన కంపెనీ ప్రతినిధులు ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని, ఎకరానికి రూ.70 వేల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, పెట్టుబడి కూడా కంపెనీయే భరిస్తుందని, పంటను తామే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారని రైతు తెలిపారు.ఆ హామీలను నమ్మి తాను 10 ఎకరాల భూమిలో సాగు చేయడానికి ముందుకొచ్చానని చెప్పారు. అన్నపూర్ణ కంపెనీ పేరుతో విత్తనాలు అందిస్తామని చెప్పి, జెకే సీడ్‌కు చెందిన విత్తనాలను అందజేశారని ఆరోపించారు. వాటిని 10 ఎకరాలకు సరిపడా సిద్ధం చేసుకుని, దుక్కి పనులు పూర్తి చేసి నాట్ల కోసం పొలాలను సిద్ధం చేశానని తెలిపారు. అయితే కంపెనీ ప్రతినిధులు కేవలం నాలుగు ఎకరాల్లో మాత్రమే నాట్లు వేయించారని, మిగిలిన ఆరు ఎకరాల్లో సాగు చేపట్టకుండా నిలిపివేశారని రైతు ఆరోపించారు. ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించగా, సమయం దాటిపోయిందని, ఇక సాగు చేయొద్దని చెప్పారని వివరించారు. దీంతో సాగు కోసం సిద్ధం చేసిన భూమి నిరుపయోగంగా మారిందని, అందులో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకున్న భూమి కావడంతో యజమానులకు ముందుగానే చెల్లించిన డబ్బులు కూడా నష్టపోయానని పేర్కొన్నారు. అంతేకాకుండా, సాగు చేసిన నాలుగు ఎకరాలకు కూడా కంపెనీ వాగ్దానం చేసిన విధంగా పెట్టుబడి అందించలేదని రైతు ఆరోపించారు. ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని చెప్పినప్పటికీ, మూడు క్వింటాళ్ల దిగుబడి కూడా కష్టంగా వచ్చిందని తెలిపారు. ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తామని చెప్పినా, అనంతరం అలాంటి సౌకర్యం లేదని చెప్పారని వాపోయారు. ఇప్పటికే కంపెనీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, తమకు న్యాయం చేయాల్సింది పోయి భూములు రాయించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తాము ఎదుర్కొన్న నష్టాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను అధికారులు వెంటనే పరిశీలించి, కంపెనీ ప్రతినిధుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సంబంధిత శాఖలు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేకుంటే మండలంలో ఆదివాసి రైతుల తోటి ఆందోళన చేస్తామని ఆదివాసి జేఏసీ కమిటీ అధ్యక్షులు గొగ్గల కృష్ణ పత్రికా ప్రకటనలో తెలియజేశారు

# లారీపై కూలిన భారీ వృక్షం..

## తృటిలో తప్పిన పెను ప్రమాదం - గంటల పాటు నిలిచిపోయిన ట్రాఫిక్



**ఏన్కూరు, జూన్ 22 (పీపుల్స్ డైరీ)** : మండల పరిధిలోని ఏన్కూరు నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా ఐదు భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి సుమారు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఖమ్మం నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న ఓ లారీపై ఒక్కసారిగా భారీ చెట్టు కూలి పడింది. అయితే అదృష్టవశాత్తూ డ్రైవర్‌తో పాటు లారీలో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీకి స్వల్ప నష్టం జరిగినట్లు తెలిసింది. భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి రహదారి వెంట ఉన్న పెద్దపెద్ద వృక్షాలు వేర్లతో సహా నేలకొరిగి రహదారికి అడ్డంగా పడిపోయాయి. దీంతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం-కొత్తగూడెం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. సమాచా రం అందుకున్న పంచాయతీ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీల సహాయంతో రహదారిపై పడిన చెట్లను తొలగించే ప్రయత్నాలు చేపట్టారు. గంటల పాటు శ్రమించి చెట్లను తొలగించడంతో క్రమంగా ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. స్థానిక ప్రజలు కూడా చెట్ల తొలగింపు పనుల్లో సహకరించారు. ఈ ఘటనతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. వర్షాకాలంలో ప్రధాన రహదారుల వెంట ప్రమాదకరంగా ఉన్న పాత వృక్షాలను గుర్తించి ముందస్తుగా తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. సమయానికి స్పందించిన పంచాయతీ సిబ్బంది చర్యలతో మరింత ఇబ్బందులు తప్పినట్లు స్థానికులు పేర్కొన్నారు.



## ఏన్కూరులో గాలివాన బీభత్సం

### నేలకూలిన వృక్షాలు ,విద్యుత్ స్తంభాలు.

**ఏన్కూరు, జూన్ 22 (పీపుల్ డైరీ)** : ఏన్కూరు మండలంలో సోమవారం గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులు, వర్షం మూలంగా రేపల్లెవాడ, బిఎన్ తండా, ఇమాంనగర్ గ్రామాలలో పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలాయి. ప్రధాన రోడ్డు పై వృక్షాలు పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదే గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకూలాయి. ఇమాంనగర్‌లో ఇంటి దగ్గర ఉన్న కారు పై విద్యుత్ స్తంభం పడిపోయింది. 25 విద్యుత్ స్తంభాలు, 4 ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపోయాయి. సుమారు పది లక్షల రూపాయల నష్టం సంభవించినట్లు అంచనా.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com